Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

గురువారం, అక్టోబరు 16, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## ధాన్యం దిగుబడిలో రికార్డు సాధించిన తెలంగాణ : మంత్రి ఉత్తమ్



ధాన్యం దిగుబడిలో తెలంగాణ ఆల్ టైం రికార్డ్ సాధించినట్లు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్.కుమార్ రెడ్డి తెలిపారు. బుధవారం డాక్టర్ బి.ఆర్.అంబెద్కర్ సచివాలయం నుండి వానాకాలం ధాన్యం కొనుగోళ్ల పై వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, పౌర సరఫరఫరాల శాఖా కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర తదితరులతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భారతదేశంలోనే ఈ వానాకాలంలో అత్యధికంగా

(మిగతా 2వ పేజీలో)



# గడ్చిరోలి పోలీసుల భారీ విజయం

### ఫడ్నవీస్ చేతికి తన తుపాకీ సమర్పణ

హైదరాబాద్, అక్టోబరు 15 : మావోయిస్టులపై పోరాటంలో మహారాష్ట్రలోని గడ్చిరోలి పోలీసులు భారీ విజయం సాధించారు. ఎలాంటి రక్తపాతం లేకుండా, ఒకేసారి 61 మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. మావోయిస్టు అగ్రనేత మల్లోజుల వేణుగోపాల్ రావు గడ్చిరోలి పోలీసుల వద్దకు వెళ్లి లొంగుబాటు విషయం చెప్పారు. ఆయనతో పాటు మరో 60 మంది ఆయుధాలు వీడతారని స్పష్టం చేశారు. అయితే మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ సమక్షంలోనే లొంగిపోతానని.. అప్పుడే తన లొంగుబాటు ప్రకటన చేయాలని కండీషన్ పెట్టారు.ఈ విషయాన్ని గడ్చిరోలి పోలీసులు రాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ కు తెలిపారు. మంచి కోసం తాను ఓ అడుగు ముందుకేశారు. మావోయిస్టు అగ్రనేత మల్లోజుల వేణుగోపాల్, సోను అలియాస్ భూపతి తీసుకున్న నిర్ణయాన్ని ఆయన స్వాగతించారు. సాయుధ మార్గాన్ని విడిచిపెడుతున్న సందర్భంగా ఫడ్నవీస్ చేతికి తన తుపాకీ సమర్పించారు. ప్రభుత్వంతో శాంతి చర్చలు జరిపి జన జీవన స్రవంతిలోకి రావాల్సిన మల్లోజుల కోరిక నెరవేరింది. మల్లోజులతో పాటు 60 మందికి పైగా సహచర మావోయిస్టులు బుధవారం ఉదయం ఫడ్రవీస్ సమక్షంలో గడ్చిరోలి పోలీసుల ఎదుట లొంగిపోయారు.గడ్చిరోలి పోలీస్ ప్రధాన కార్యాలయంలో మావోయిస్టుల లొంగుబాటు జరిగింది. 61 మంది మావోయిస్టుల లొంగుబాటు అవుతున్నారని సీఎం, హోంమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ స్వయంగా గడ్చిరోలి పోలీస్ ప్రధాన కార్యాలయానికి వెళ్లారు. లొంగుబాటు సందర్భంగా మావోయిస్టులు సీఎం ఫడ్నవీస్, పోలీసులకు తమ ఆయుధాలను సమర్పించారు. భూపతి అలియాస్ సోనుతో పాటు, మరో ఇద్దరు ప్రముఖ మావోయిస్టులు.. మొత్తం 61 మంది ఆయుధాలను వీడారు. ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని మహారాష్ట్ర వైపు ఉన్న దక్షిణ గడ్చిరోలి జిల్లాలోని దట్టమైన అడవిలో మావోయిస్టులు లొంగిపోవాలని నిర్ణయం ప్రకటించడంతో దేశ వ్యాప్తంగా చర్చ జరిగింది. గడ్చిరోలి చరిత్రలో

(మిగతా 2వ పేజీలో)

## జూబ్లీహిల్స్ పోరుకు

# అంతా రెడీ




హైదరాబాద్, అక్టోబరు 15 : జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిపై ఉత్కంఠ వీడింది. బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా లంకల దీపక్ రెడ్డి పేరు ఖరారైంది. ఈ మేరకు బీజేపీ అధిష్టానం దీపక్ రెడ్డి పేరు బుధవారం ప్రకటించింది. కాంగ్రెస్ పార్టీ నుంచి నవీన్ యాదవ్ బరిలోకి దిగుతున్నారు. ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్ నుంచి దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ సతీమణి సునీత పోటీ చేస్తున్నారు. గోపినాథ్ ఆకస్మిక మృతిలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక అనివార్యమైంది.

**మాగంటి సునీత నామినేషన్..**

జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ అభ్యర్థిగా గోపినాథ్ భార్య మాగంగి సునీత నామినేషన్ దాఖలు చేశారు. గురువారం షేక్ పేట తహసీల్దార్ ఆఫీస్ లో మాగంటి సునీత నామినేషన్ దాఖలు చేశారు. ఆమె వెంట జగదీష్ రెడ్డి, కేటీఆర్, తలసానితో సహా బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు వెళ్లారు.

**జూబ్లీహిల్స్ ఉపఎన్నిక పూర్తి షెడ్యూల్ ఇదే**

**నోటిఫికేషన్ విడుదల:- 13 అక్టోబర్ 2025**

**నామినేషన్‌కు తుది గడువు:- 21-10-2025**

(మిగతా 2వ పేజీలో)



## నాపై కుట్రచేశారు

**తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత**

హైదరాబాద్, అక్టోబరు 15 : సామాజిక తెలంగాణ కోసం నిలబడినందుకే తనపై కుట్రలు చేసి బీఆర్ఎస్ నుంచి తనను బయటకు పంపించారని

(మిగతా 2వ పేజీలో)

# జర్నలిస్టుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత

### త్వరలో అక్రెడిటేషన్ పాలసీ.. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి






# సాదాబైనామా ప్రక్రియ వేగవంతం

**హైదరాబాద్, అక్టోబరు 15, (వాయిస్ టుడే )**

తెలంగాణలో తెల్లకాగితాలపై జరిగిన భూముల క్రమబద్ధీకరణ ప్రక్రియ మళ్లీ ఊపందుకుంది. 2014కు ముందు జరిగిన ఒప్పందాలకు అధికారిక గుర్తింపు లభించనుంది. అయితే పూర్తి ఆధారాలు లేకపోవడం, విక్రేతల అభ్యంతరాలు, ధరల డిమాండ్ వంటి సవాళ్లను రెవెన్యూ అధికారులు ఎదుర్కొంటున్నారు.తెలంగాణ రాష్ట్రంలో తెల్లకాగితాలపై ( సాదాబైనామా ) జరిగిన భూ కొనుగోళ్లను క్రమబద్ధీకరించే ప్రక్రియ మళ్లీ ఊపందుకుంది. దశాబ్దాలుగా పెద్దల సమక్షంలో కొనుగోలు చేసిన భూములకు అధికారిక గుర్తింపు లభిస్తుండటంతో లక్షలాది మంది రైతులు, వారి కుటుంబాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. అయితే సుదీర్ఘ కాలం క్రితం జరిగిన ఈ లావాదేవీలకు సంబంధించి పూర్తిస్థాయి ఆధారాలు చూపడంలో రైతులు ఎదుర్కొంటున్న సవాళ్లు ఇప్పుడు

(మిగతా 2వ పేజీలో)

# రిజర్వేషన్లు తేలిన తర్వాతే ఎన్నికలు

**హైదరాబాద్, అక్టోబరు 15, (వాయిస్ టుడే )**

హైకోర్టు బ్రేక్ వేసినా, బీసీ రిజర్వేషన్ల విషయంలో వెనక్కు తగ్గేదే లేదంటోంది తెలంగాణ ప్రభుత్వం. తాజాగా సుప్రీం కోర్టులో స్పెషల్ లీవ్ పిటీషన్ దాఖలు చేసింది. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన జీవో నెంబర్ 9పై ఇటీల హైకోర్టు స్టే విధించిన విషయం తెలిసిందే. పూర్తి ఆర్డర్ కాపీని పరిశీలించిన తరువాత ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండా స్థానిక ఎన్నికలకు వెళితే పరువుపోవడం ఖాయమనే అభిప్రాయంలో హస్తం నేతలున్నట్లు సమాచారం. అలా అని స్థానికసంస్థల ఎన్నికలను వాయిదా వేస్తే కేంద్రం నుంచి రావాల్సిన నిధులు విషయంలో నష్టపోతామనే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది.బీసీలకు 42శాతం రిజర్వేన్ల హామీలో భాగంగా అధికారంలోకి వచ్చిన వెంటనే కులగణన సర్వే చేపట్టారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సర్వే నివేదిక ఆధారంగా

(మిగతా 2వ పేజీలో)






## వేములవాడ ప్రణాళికలో గందరగోళం

**కరీంనగర్, అక్టోబరు 15, (వాయిస్‌టుడే )**

తెలంగాణలో దేవాలయాల పునర్నిర్మాణం అంటేనే రాజకీయాలు, భక్తుల మనో భావాలు ముడిపడి ఉంటాయి. గత ముఖ్యమంత్రి కేసీఆర్.. యాదగిరిగుట్టను యాదాద్రిగా పునర్నిర్మించారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా అన్నింటిని ప్రణాళికాబద్ధంగా అధిగమిస్తూ ముందుకు సాగారు. చివరకు పూర్తి చేశారు. అయితే తాజాగా సీఎం రేవంత్‌రెడ్డి వేములవాడ ఆలయ అభివృద్ధికి పూనుకున్నాడు. కానీ యాదగిరి తరహాల్లో కాకుండా అడ్డదిడ్డంగా సాగుతున్నాయి. దీంతో మంచి పేరు వస్తుందనుకున్న కాంగ్రెస్ సర్కార్‌కు ఆదిలోనే

(మిగతా 2వ పేజీలో)



## తేజస్వి యాదవ్ కు కష్టకాలమేనా

**పాట్నా, అక్టోబరు 15, (వాయిస్ టుడే )**

త్వరలోనే బీహార్ రాష్ట్రంలో శాసనసభ ఎన్నికలు జరగబోతున్నాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, ఆర్జెడి కలిసి పోటీ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో అక్కడి

(మిగతా 2వ పేజీలో)

# ధాన్యం దిగుబడిలో రికార్డు సాధించిన తెలంగాణ : మంత్రి ఉత్తమ్



148.03 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ధాన్యం కొనుగోలులోనూ సరికొత్త రికార్డ్ సాధించిందని, అధిక దిగుబడి, అధిక కొనుగోళ్ల నేపద్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలన్నారు. ధాన్యం కొనుగోలులో గత అనుభవాలను దృష్టిలో పెట్టుకోవాలని ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు కనీస సౌకార్యాలు కలిపించాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించేందుకు ఏర్పాటు చేసుకున్న రవాణా వసతి పై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. రైతులు ఎక్కడ కుడా నిరీక్షించకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. మౌలిక సదుపాయాల కల్పన అంశంలో అత్యవసరం అనుకుంటే అదనపు ఖర్చులకు వెనకాడ వద్దని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు వివరాలను ఎప్పటికప్పుడు సత్వరమే నమోదు చేయాలని తెలిపారు. నమోదు అయిన కొనుగోళ్లకు 48 గంటలలో చెల్లింపులు చేస్తామని అన్నారు.

వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లలో వ మిల్లర్లతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. మద్దతు ధరతో పాటు బోనస్ చెల్లింపులకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. త్వరితగతిన ధాన్యం కొనుగోళ్లలో తెలంగాణ అగ్రభాగంలో ఉందని స్పష్టం చేశారు. ఇది రైతుపక్ష పాత ప్రభుత్వమని, రైతులకు ఎక్కడ కుడా అసౌకర్యం కలుగ కుండా ఆయా జిల్లాల కలెక్టర్లు, పౌర సరఫరఆ శాఖాధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం గతంలో ఎన్నడూ లేని విధంగా ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేశామని తెలిపారు. గడిచిన యాసంగి ధాన్యం కొనుగోళ్లలో అధికారుల సమన్వయంతో సత్ఫలితలు సాధించామని, అధిక దిగుబడి దృష్ట ఈ వానాకాలం కొనుగోళ్లలోనూ అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. ఎటువంటి ఇబ్బందులు వచ్చినా సత్వరం తనను, పౌరసరఫరాల కమిషనర్ ను సంప్రదించాలని అన్నారు.

తాము 24 గంటలు అందుబాటులో ఉంటామని రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్లు, పౌర సరఫరాల శాఖాధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షించాలని తెలిపారు. అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో హెల్ప్ లైన్ నెంబర్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు రాష్ట్ర సరిహద్దుల్లో చెక్పోస్టులు ఏర్పాటు చేసి పటిష్ట తనిఖీలు నిర్వహించాలని తెలిపారు కొనుగోలు పర్యవేక్షణకు మండల ప్రత్యేక అధికారులకు బాధ్యతలు అప్పగించాలని సూచించారు లక్షల మంది రైతుల జీవన ప్రమాణాలు ముడిపడి ఉన్న అంశం అని కొనుగోలు ప్రకృతిలో ఎలాంటి లోటుపాట్లు రాకుండా సక్రమంగా కొనుగోలు జరిగేలా పర్యవేక్షణ నేను సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ రెవెన్యూ, పోలీస్, వ్యవసాయ, సహకార, డిఆర్డిఓ మార్కెటింగ్, వ్యవసాయ, తూనికలు కొలతలు శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధ్యానం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా కొనుగోలు చాలా కీలకమని తెలిపారు. కొనుగోలు కేంద్రాల ప్రారంభించడానికి ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని తెలిపారు. నవంబర్ మొదటివారం నుంచి మన జిల్లాలో కొనుగోలు ప్రారంభమయ్యే అవకాశం ఉన్న దృష్ట్యా ముందస్తుగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి సిద్ధంగా ఉండాలన్నారు. అవసరమైన పరికరాలు కొరకు ముందుగానే ఇండెన్ట్ ఇవ్వాలని సూచించారు. రవాణలో సమస్య రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. అకాల వర్షాలకు నీళ్లు నిలిచే ప్రాంతాలలో ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఏర్పాటు చేయరాదని, అకాల వర్షాలకు రైతులు ఇబ్బంది పడే అవకాశం ఉందని ఆయన తెలిపారు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు సంబంధించి అందజేసిన చెక్కు లిస్టు ప్రకారం నివేదికలు అందజేయాలని స్పష్టం చేశారు. క్రాప్ బుకింగ్ చేయాలని క్రాప్ బుకింగ్ చేయని పంటలకు వ్యవసాయ అధికారులు ధ్రువీకరణ ఇవ్వాలని తెలిపారు. గత సంవత్సరం అకాల వర్షాలు వల్ల ఇబ్బందులు పడిన ప్రాంతాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను మార్చాలని ఆయన సూచించారు. రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించేలా వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో ఎస్పీ కిరణ్ ఖరే, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, పౌరసరఫరాల అధికారి కిరణ్ కుమార్, డిఎం రాములు, డిసిఓ వాల్య నాయక్, వ్యవసాయ అధికారి బాబురావు, డిఆర్డిఓ బాలకృష్ణ, తూనికలు కొలతలు శాఖ అధికారి శ్రీలత, రవాణా శాఖ అధికారి సంధాని తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్లు తేలిన తర్వాతే ఎన్నికలు

రాష్ట్రంలో బీసీలు 57.6శాతం ఉన్నట్లు లెక్కలు తేల్చారు. ఈ లెక్కల ఆధారంగానే 42శాతం రిజర్వేషన్లు కేటాయిస్తూ జీవో9 విడుదల చేశారు. ఇంతా చేసీ ఇప్పుడు హైకోర్టు తీర్పుతో ఆగిపోతే , చేసిందంతా వృథా అని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఒక్కమాటలో చెప్పాలంటే ఎన్నికలకు వెళితే రిజర్వేషన్ల తంటా, కాదని వదిలేస్తే నిధుల కొరత. ఇవి రెండూ కాకుండా ముచ్చటా మూడో ఆప్షన్ బెస్ట్ అని భావించింది రేవంత్ సర్కార్. సుప్రీం కోర్టులో స్పెషల్ లీవ్ పిటీషన్ వేయడం ద్వారా హైకోర్టు ఇచ్చిన స్టే ఎత్తివేయడంతోపాటు 42శాతం రిజర్వేషన్లతో ఎన్నికలు నిర్వహించ్డేందుకు వ్యూహాత్మకంగా ముందుకెళుతోంది.ఏం చేద్దాం.. సుప్రీం ఖోర్టులో మళ్లీ ఎదురుదెబ్బ తగలకుండా ఎలా ముందుకెళదామంటూ తాజాగా జూమ్ మీటింగ్ నిర్వహించారు సీఎం, మంత్రులు, పార్టీ ముఖ్యనేతలు. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల్లో భాగంగా ఈరోజు పీసీసీ ఛీఫ్ తోపాటు ఇద్దరు మంత్రులు ఢిల్లీ వెళ్లారు. ఇప్పటికే అడ్వకేట్ జనరల్ తోపాటు న్యాయనిపుణులతో చర్చించిన తరువాత హైకోర్టు తీర్పుపై ఆగాల్సిన అవసరం లేదని భావించినట్లు సమాచారం. రాష్ట్రంలో స్దానిక ఎన్నికల నిర్వహణలో సుప్రీం కోర్టుకు వెళ్లడం సరైన నిర్ణయమని న్యాయనిపుణులు ఇచ్చిన సలహాల ఆధారంగా స్పెషల్ లీవ్ పిటీషన్ దాఖలు చేసినట్లు తెలుస్తోంది. ఎస్సీ 15, ఎస్టీ 10 ,బీసీలకు 25 శాతం రిజర్వేషన్లు ఇస్తూ స్దానిక సంస్దల ఎన్నికలు నిర్వహించుకోవచ్చని హైకోర్టు స్పష్టం చేసిన విషయం తెలిసిందే. అయితే ఈరోజు స్పెషల్ లీవ్ పిటీషన్ పై సుప్రీం కోర్టు ఎలా స్పందిస్తో చూసిన తరువాత , సుప్రీం తీర్పుపై ఈనెల 16వ తేదిన మంత్రివర్గ సమావేశం ఏర్పాటు చేసి, తదుపరి కార్యచరణపై చర్చించాలని భావిస్తోంది. అన్ని కులాలకు కలపి 50శాతంకు మంచి రిజర్వేషన్లు దాటరాదని అనేక కేసుల్లో ఇప్పటికే సుప్రీం కోర్టు తెలిపింది. అయితే బీసీలకు రిజర్వేషన్లు పెంచే క్రమంలో కమిషన్ ఏర్పాటు చేయడం, బీసీ లెక్కలు సర్వే ఆధ్ధారంగా తేల్చడం ఇక్కడి వరకూ పద్దతి ఫాలో అయిన ప్రభుత్వం , మూడో చిక్కుముడి వద్దే ప్రస్తుతం ఆగిపోంది. అదే కొత్త రిజర్వేషన్ల మొత్తం ఏకంగా 67శాతానికి చేరుతున్నాయి. 50శాతం దాటకూడదని సుప్రీం చెప్పింది. ఈ చిక్కుముడి వీడేందుకు న్యాయసలహాలను తీసుకుని , తమ వాదనలు సుప్రీం సమర్దించే లెక్కలతో ఈసారి పక్కాగా ముందుకెళుతోంది తెలంగాణ ప్రభుత్వం.ఇదిలా ఉంటే అధికార పార్టీ బీసీ నేతలల్లో మాత్రం స్దానిక ఎన్నికలకు వెళ్లామంటే అది బీసీలకు 42శాతం రిజర్వేషన్లతోనే అనే పట్టుదల కనిపిస్తోంది. లేదంటే ఇంతా చేసి ఇతర పార్టీలకు విమర్శనాస్త్రాలు మనమే ఇచ్చినట్లవుతుందని భావిస్తున్నారు.రిజర్వేషన్లపై ప్రభుత్వం పాట్లు ఇలా ఉంటే, స్దానిక ఎన్నికలు ఆపాల్సిన పనిలేదని, 42శాతంలో బీసీలకు ఇప్పటికే ఉన్న 25శాతం రిజర్వేషన్లు కొనసాగిస్తూ మిగతా 17శాతం జనరల్ కేటాయించి ఎన్నికలు నిర్వహించుకోవచ్చని హైకోర్టు తీర్పులో స్పష్టం చేసిన నేపథ్యంలో ఎన్నికల కమిషన్ ముందుకెళ్లే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఇప్పటికే స్దానిక ఎన్నికల నిర్వహణ ఆలస్యం జరుగుతోందనే ఆరోపణలు వెల్లువెత్తున్నాయి. ఇంకా మరిం సాగదీయడం సరికాదని భావించిన ఎన్నికల సంఘం హైకోర్టును సంప్రదించిన తరువాత ఎన్నికల ప్రక్రియ తిరిగి ప్రారంభించే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

## సాదాబైనామా ప్రక్రియ వేగవంతం

రెవెన్యూ అధికారుల క్షేత్రస్థాయి విచారణను అత్యంత కీలకంగా మార్చాయి.రాష్ట్రవ్యాప్తంగా సుమారు 10 లక్షల ఎకరాలకు సాదాబైనామా ఒప్పందాలు జరిగినట్లు అంచనా. ప్రభుత్వం 2020 అక్టోబరు నుంచి నవంబరు వరకు దరఖాస్తులను స్వీకరించగా.. 8.90 లక్షల అర్జీలు వచ్చాయి. అదే ఏడాది ఆర్వోఆర్–1971 చట్టం రద్దు కావడంతో న్యాయ వివాదం కారణంగా దరఖాస్తుల పరిశీలన నిలిచిపోయింది. ఈ ఏడాది ఆగస్టులో హైకోర్టు దరఖాస్తుల పరిశీలనకు, క్రమబద్ధీకరణకు అనుమతి ఇవ్వడంతో ఈ ప్రక్రియకు మోక్షం లభించింది.ప్రస్తుతం ఆర్వోఆర్ 2025 చట్టం ప్రకారం క్రమబద్ధీకరణ ప్రక్రియ జరుగుతోంది. దీని ప్రకారం, 2014 జూన్ 2వ తేదీకి ముందు తెల్లకాగితాలపై జరిగిన ఒప్పందాలను మాత్రమే పరిగణనలోకి తీసుకుంటున్నారు. భూ భారతి చట్టం సెక్షన్–6 ప్రకారం సాదాబైనామా క్రమబద్ధీకరణ అధికారాలు ఆర్డీవోకు కల్పించారు. తహసీల్దార్లు క్షేత్రస్థాయి విచారణ నిర్వహించి దస్త్రాన్ని ఆర్డీవోకు పంపాల్సి ఉంటుంది. అర్హత ఉన్న వారికి క్రమబద్ధీకరించి పట్టాలు అందజేస్తారు. ఇందులో భాగంగా, కొనుగోలుదారులకు, విక్రయదారులకు నోటీసులు జారీ చేస్తున్నారు.చాలామంది రైతుల వద్ద ఒప్పంద పత్రం మినహా ఇతర పహాణీలు లేదా శిస్తు రసీదులు వంటి పక్కా ఆధారాలు లేవు. 2016 తర్వాత జిల్లాల్లో జమాబందీ నిలిచిపోవడంతో పహాణీల్లోనూ సరైన సమాచారం అందుబాటులో లేకుండా పోయింది. చాలాచోట్ల భూములు కొనుగోలుదారుల ఆధీనంలో ఉన్నా, రెవెన్యూ రికార్డుల్లో మాత్రం విక్రయించిన యజమానుల పేర్లే కొనసాగుతున్నాయి. ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ, ఆదిలాబాద్ వంటి జిల్లాల్లో ఈ యజమానులు ఇప్పుడు క్రమబద్ధీకరణకు అభ్యంతరం చెబుతున్నారు. కొనుగోలు జరిగిన తర్వాత యజమానులు చనిపోయిన కేసుల్లో, వారి కుటుంబ సభ్యులు భూముల క్రమబద్ధీకరణపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. భూముల ధరలు భారీగా పెరిగిన కొన్ని ప్రాంతాల్లో, రికార్డుల్లో యజమానులుగా ఉన్న వ్యక్తులు క్రమబద్ధీకరణకు సహకరించడానికి ఎకరాకు కొంత ధర ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్లిష్ట పరిస్థితుల్లో, రెవెన్యూ అధికారులు సాక్షుల వాంగ్మూలం తీసుకోవడం, క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా వాస్తవాలను నిర్ధారించడంపైనే ఆధారపడి ఉన్నారు. ఈ క్రమబద్ధీకరణ ప్రక్రియ లక్షలాది మంది రైతులకు అధికారిక హక్కులు కల్పించడంలో ఎంతవరకు విజయవంతమవుతుందో వేచి చూడాలి.

# వేములవాడ ప్రణాళికలో గందరగోళం



ఆటంకాలు తప్పడం లేదు.బీఆర్ఎస్ అధినేత కె.చంద్రశేఖర్‌రావు(కేసీఆర్) హయాంలో యాదగిరిగుట్టను దాదాపు రూ.1,600 కోట్లతో అభివృద్ధి చేశాడు. మొత్తం రూపురేఖలే మార్చేశాడు. అథారిటీ ఏర్పాటు చేసి, తన ఆధీనంలోనే పనులు జరిగేలా చూశాడు. గుట్ట కింద పుష్కరిణి, కల్యాణమండపాలు, విల్లాలు లాంటివి కట్టి ఆధునికంగా తీర్చిదిద్దాడు. ముఖ్యంగా బాలాలయం నిర్మించి, విగ్రహాలను తరలించి, పూజలు ఆగకుండా పునర్నిర్మాణం చేశాడు. ఇది శాస్త్రోక్తంగా అభినందనీయం. ఇదే సమయంలో స్తంభాలపై తన చిత్రాలు, పథకాల ప్రకటనలు పెట్టడం రాజకీయ రంగు పునుముకుంది. భక్తుల సదుపాయాలు కొన్ని చోట్ల లోపించాయి, నాణ్యత సమస్యలు ఇప్పటికీ కనిపిస్తున్నాయి. పేదల దేవుడిని ధనికుల స్థలంగా మార్చేశాడన్న విమర్శలు వచ్చాయి. ప్రారంభోత్సవాన్ని పార్టీ కార్యక్రమంగా చేశాడు, గవర్నర్‌ను అవమానించినట్టు జరిగింది. అయినా, మొత్తంగా చూస్తే సంకల్పం బలంగా ఉండటంతో పని సాఫీగా సాగింది.కేసీఆర్ యాదగిరిగుట్టపై ఫోకస్ పెట్టి, వేములవాడ, భద్రాచలం లాంటి శైవ–వైష్ణవ క్షేత్రాలను పట్టించుకోలేదు. వేములవాడకు ఏటా వంద కోట్ల చొప్పున రూ.500 కోట్లు ఇస్తానని చెప్పాడు. భద్రాచలం రాములవారి కళ్యాణినికి ముత్యాల తలంబ్రాలు తీసుకువెళ్లి మరచిపోయాడు. ఇప్పుడు రేవంత్ ప్రభుత్వం వేములవాడ ఆలయ అభివృద్ధికి రూ.200 కోట్లు కేటాయించింది. ఇది మంచిపరిణామం. ప్రభుత్వానికి ప్లస్ అవుతుంది. కానీ అమలులో గందరగోళం ప్రధానం. బాలాలయం కట్టకుండా భీమేశ్వరాలయంలోకి మూర్తులను మార్చడం శృంగేరి పీఠం సలహా పేరిట జరుగుతోంది. కోడె మొక్కులు ఎక్కడ చెల్లించాలని భక్తులు గందరగోళపడుతున్నారు. స్థానికులు, రాజకీయవేత్తలు అభ్యంతరాలు చెబుతున్నారు. ఈవో ఒక మాట, కమిషనర్ మరొకటి, లోకల్ నాయకులు ఇంకోటి %–% ఎవరికీ స్పష్టత లేదు. ఇప్పుడు ఎల్ఈడీ స్క్రీన్లు పెట్టి శివయ్య దర్శనం కల్పిస్తామంటున్నారు. గర్భాలయంలో శివయ్యకు పూజలు ఆగవంటున్నారు.అభివృద్ధి పేరిట రోడ్ విస్తరణకు వందకు పైగా భవనాలు కూల్చేశారు. నెలన్నర గడిచినా టెండర్లు లేవు, పనులు మొదలు కాలేదు. శిథిలాల మధ్య వ్యాపారులు తలపట్టుకుని కూర్చున్నారు. ఇది ప్రణాళిక లోపానికి నిదర్శనం.

**ముందు కూల్చి, తర్వాత ఆలోచన..**

ఆలయ అభివృద్ధి పట్టించుకోవాల్సిన బాధ్యత మంత్రి కొండా సురేఖది. కానీ ఆమె వరంగల్‌పై ఫోకస్ పెట్టింది. మేడారం సమ్మక్క, సారలమ్మ భద్రకాళి గుడి సమస్యలపైనే దృష్టి పెడుతున్నారు. దీంతో చివరకు సీఎం రేవంత్‌రెడ్డి కూడా మంత్రి తీరుపై సీరియస్ అయ్యారు. రేవంత్ ప్రభుత్వం మంచి ఉద్దేశ్యంతో అడుగు వేసింది కానీ, అమలు దిక్కుతెలియకుండా సాగుతోంది. యాదగిరి గుట్టలా స్పష్టత, శాస్త్రోక్తం పాటిస్తే భక్తులు సంతోషిస్తారు. ఇప్పుడు సరిచేసుకుంటే మంచి పేరు వస్తుంది, లేకపోతే మరిన్ని విమర్శలు, ఇబ్బందులు తప్పవు.

## జర్నలిస్టుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత

### త్వరలో అక్రిడేషన్ పాలసీ.. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పాత్రికేయుల కోసం ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన జర్నలిస్టులకు అందేలా విధి విధానాలను రూపొందిస్తున్నామని తెలిపారు. బుధవారం రోజున డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో మీడియా అకాడమీ ఛైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి, సమాచార పౌరసంబంధాల శాఖ కమీషనర్ సిహెచ్. ప్రియాంక, సిపిఆర్‌వో మల్సూర్ తో కలిసి అక్రిడేషన్ పాలసీపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. అర్హులైన జర్నలిస్టుల గౌరవాన్ని కాపాడే విధంగా శాస్త్రీయ పద్దతిలో అక్రిడేషన్ పాలసీ ఉండాలని అధికారులను ఆదేశించారు. వీలైనంత త్వరగా అక్రిడేషన్ కార్డులను జారీ చేయడానికి ఈనెల చివరినాటికి పాలసీ విధి విధానాలను రూపొందించి కొలిక్కి తీసుకురావాలని ఆదేశించారు

## గడ్చిరోలి పోలీసుల భారీ విజయం

అతిపెద్ద లొంగుబాటు ఇది. అయితే మల్లోజుల వేణుగోపాల్ రావు పేరు ప్రముఖంగా వినిపించింది. ఎవరీయన మావోయిస్టు పొలిట్‌బ్యూరో సభ్యుడు మరియు కేంద్ర కమిటీ సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్ రావు అలియాస్ సోను అలియాస్ భూపతి నక్సల్ ఉద్యమానికి కేంద్రంగా నిలిచారు. మూడు దశాబ్దాలకు పైగా పోలీసులు, భద్రతా బలగాలకు ముచ్చెమటలు పట్టించిన మల్లోజుల వేణుగోపాల్ తెలంగాణలోని పెద్దపల్లికి చెందినవారు. మల్లోజుల వెంకటయ్య, మధురమ్మ దంపతులకు మూడో సంతానం. తెలంగాణ సాయుధ పోరాటంలో తండ్రి వెంకటయ్య పాల్గొన్నారు. చిన్ననాటి నుంచి తండ్రి ప్రభావం పిల్లలపై ఉండేది. ఆయన నుంచి స్ఫూర్తి పొందిన వేణుగోపాల్, ఆయన రెండో అన్న కోటేశ్వరరావు పిలుపుతో ఉద్యమబాట పట్టారు. చదువు అయ్యాక అన్న పిలుపు మేరకు అడవిబాట పట్టి ఉద్యమంలో చేరారు. అంచెలంచెలుగా ఎదిగిన మల్లోజుల మావోయిస్టు పార్టీలో పొలిట్ బ్యూరో సభ్యుడు స్థాయికి చేరారు. మల్లోజుల మీద రూ.6 కోట్ల రివార్డ్ ఉందని గడ్చిరోలి పోలీసులు తెలిపారు.రాష్ట్ర మావోయిస్టు దళానికి నాయకత్వం వహించిన మల్లోజుల కొంతకాలం నుంచి ఆయుధాలు వీడాలని భావిస్తున్నారు. ఇందులో భాగంగా గడ్చిరోలి పోలీసులను ఆశ్రయించి లొంగుబాటు గురించి చెప్పారు. ఆయన కండీషన్ మేరకు సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ గడ్చిరోలి పోలీస్ ప్రధాన కార్యాలయానికి వెళ్లగా అక్కడ మల్లోజుల వేణుగోపాల్, 60 మంది లొంగిపోయారు. అభయ్ అనే పేరుతో మావోయిస్టు పార్టీ తరపున లేఖలు విడుదల చేసేవారు. మావోయిస్టు పార్టీలో ఆయనను భూపతి, అభయ్, వివేక్ అనే పేర్లతో పిలిచేవారని సమాచారం.

## జూబ్లీహిల్స్ పోరుకు అంతా రెడీ

**నామినేషన్ల పరిశీలన -22-10-2025**

**నామినేషన్ ఉపసంహారణ ఎప్పుడు:- 24-10-2025**

**పోలింగ్ ఎప్పుడు:-11-11-2025**

**నవంబర్ 14న ఫలితాలు.. మొత్తం 407 పోలింగ్ బూత్‌లు ఏర్పాటు**

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో 139 లొకేషన్లలో 407 పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేస్తారు. ఇందులో 183 బూతుల్లో 1,200 కంటే ఎక్కువ ఓటర్లు ఉంటారు. ఏ పోలింగ్ కేంద్రంలోనూ 1,500 మందికి మించి ఓటర్లు ఉండేలా రేషనలైజేషన్ పూర్తి చేశారు. ప్రతి పోలింగ్ బూత్ ఓటర్ నివాసానికి 2 కి.మీ. దూరంలో ఉండేలా అధికారులు చర్యలు తీసుకున్నారు. బూత్ లెవల్ ఆఫీసర్లు (బీఎల్‌ఓలు) 3,500 మందికి ఎన్నికల నిర్వహణపై శిక్షణ పొందారు. మొబైల్ ఫోన్లు పోలింగ్ బూత్ వెలుపల డిపాజిట్ చేయాలి.కొత్త యాప్‌లు, ఈసీఐనెట్ వంటి డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు ఉపయోగించి ఓటింగ్ లో ఈసీ, అధికారులు పారదర్శకత పెంచారు. హైదరాబాద్‌లోని ప్రముఖ రెసిడెన్షియల్ ప్రాంతం జూబ్లీహిల్స్ ఏరియా. ఇది సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గంలో భాగం. ఈ ఉపఎన్నికలో 3.92 లక్షల మంది ఓటర్లు తమ హక్కు ఉపయోగించుకోనున్నారు.

## నాపై కుట్రచేశారు

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. ప్రతి ఒక్కరికి సమాన అవకాశాలు రావాలని పిలుపునివ్వడం తప్పా అని ఆమె ప్రశ్నించారు. భౌగోళికంగా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నప్పటికీ, సామాజిక తెలంగాణను ఇంకా సాధించలేకపోయామని ఆమె వ్యాఖ్యానించారు.హైదరాబాద్‌లో 'జాగృతి జనం బాట' యాత్ర పోస్టర్‌ను ఆమె ఆవిష్కరించారు. ఈ పోస్టర్‌పై తెలంగాణ తల్లి, ప్రొఫెసర్ జయశంకర్ చిత్రాలు ఉన్నాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సామాజిక చైతన్యం కోసమే ఈ యాత్ర అని స్పష్టం చేశారు. తమ దారులు వేరైనప్పుడు కేసీఆర్ ఫొటోను ఉపయోగించడం సముచితం కాదని భావించినట్లు తెలిపారు.ప్రత్యేక రాష్ట్రం వస్తే ప్రజల జీవితాలు బాగుపడతాయని అనేకమంది ప్రాణత్యాగాలు చేశారని కవిత అన్నారు. నాలుగు నెలల పాటు ఈ యాత్ర కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ యాత్రలో భాగంగా ప్రజల నుంచి సలహాలు, సూచనలు స్వీకరిస్తామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలు చాలా తెలివైనవారని, వారికి అన్నీ విషయాల పట్ల అవగాహన ఉంటుందని కవిత అన్నారు. యువత, మహిళలను మరింత చైతన్యవంతులను చేస్తామని ఆమె పేర్కొన్నారు.

## తేజస్వి యాదవ్ కు కష్టకాలమేనా

అధికార పార్టీకి వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నాయి. అధికార పార్టీ తప్పులను ఎక్కడికక్కడ ఎండగడుతున్నాయి. ఎన్నికల్లో గెలిస్తే తాను ముఖ్యమంత్రి అవుతానని తేజస్వి ప్రచారం చేసుకుంటున్నారు. గతంలో ఆయన ఉప ముఖ్యమంత్రిగా పని చేశారు. పైగా తండ్రి లాలూ ప్రసాద్ యాదవ్, తల్లి రబ్రిదేవి ముఖ్యమంత్రులుగా పనిచేసిన అనుభవం ఉండడం తేజస్వి యాదవ్ కు కలిసి వస్తుందని అక్కడ మీడియా ప్రచారం చేస్తోంది.ఇన్ని సానుకూల అంశాలు ఉన్న నేపథ్యంలో తేజస్వి యాదవ్ కు ఒక్కసారిగా షాక్ తగిలింది. అతడి తండ్రి లాలూ ప్రసాద్ యాదవ్ ఏకంగా కోర్టు మెట్లు ఎక్కాల్సి వచ్చింది. ఎందుకంటే లాలూ ప్రసాద్ యాదవ్ మంత్రిగా ఉన్నప్పుడు ఐ ఆర్ సి టి సి స్కాం జరిగింది. ఆ స్కాంలో లాలు కుటుంబ సభ్యుల ప్రమేయం ఉందని దర్యాప్తు సంస్థ అభియోగాలు మోపింది. ఈ నేపథ్యంలోనే ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు నోటీసులు జారీ చేసింది. అదే కాదు విచారణకు ఖచ్చితంగా హాజరు కావాల్సిందేనని ప్రత్యేక న్యాయమూర్తి విశాల్ గోగ్నే స్పష్టం చేశారు. దీంతో లాలూ ప్రసాద్ యాదవ్ వీల్ చైర్ లోనే విచారణకు హాజరయ్యారు.ఎన్నికల ముందు ఇలా జరగడంతో ఆర్జెడిలో ఒక్కసారిగా కుదుపు మొదలైంది. ప్రచారంలో దూసుకుపోతున్న ఆ పార్టీకి ఈ వ్యవహారం ఇబ్బందికరంగా మారింది. వాస్తవానికి అధికారంలోకి వచ్చి.. ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించాలని తేజస్వి యాదవ్ భావిస్తున్నారు. అందుకు తగ్గట్టుగానే ప్రచారం చేసుకుంటున్నారు. కానీ ఆయన ఒకటి అనుకుంటే.. ఢిల్లీ కోర్టు మరొకటి చేసింది. దీంతో ఆ పార్టీ శ్రేణులు ఒకసారిగా నిర్వేదంలో పడిపోయారు..ఆర్జెడి నాయకులు ఐఆర్సిటిసి స్కాం విషయంలో మాట్లాడేందుకు ఇష్టపడడం లేదు. రాజకీయంగా తమను దెబ్బ కొట్టడానికి కేంద్రంలో ఉన్న బిజెపి ఇలాంటి ప్రయత్నాలు చేస్తోందని.. దర్యాప్తు సంస్థలను వాడుకుంటున్నదని ఆర్జెడి నేతలు ఆరోపిస్తున్నారు. తేజస్వి యాదవ్ కు వస్తున్న ఆదరణను చూసి తట్టుకోలేక ఇలాంటి కుట్రలకు పాల్పడుతున్నారని వారు ఆరోపిస్తున్నారు.. మరోవైపు బిజెపి నేతలు ఈ వ్యవహారంపై స్పందించారు. చట్టం తన పని తాను చేసుకుపోతోందని.. ఇందులో రాజకీయ కుట్రలకు ఎటువంటి అవకాశం లేదని చెబుతున్నారు. విచారణలో అన్ని వాస్తవాలు వెలుగులోకి వస్తాయని స్పష్టం చేస్తున్నారు. కుంభకోణాలకు పాల్పడిన పార్టీకి ఎన్నికల్లో పోటీ చేసే అర్హత లేదని వారు అంటున్నారు. మరోవైపు ఐఆర్సిటిసి స్కాం విషయంలో ఏవైనా సంచలన నిజాలు కనుక బయటికి వస్తే ఎన్నికల్లో పోటీ చేసే అర్హత ఆర్ జె డి కి ఉండదని సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది.

# కార్యకర్తల అభీష్టం మేరకే డీసీసీ అధ్యక్షుడి ఎంపిక

**అధిష్టాన నిర్ణయానికి కట్టుబడి పార్టీ బలోపేతానికి కృషి ..**

**నీలం మధు ముదిరాజ్..**

**పటాన్ చెరులో ఏఐసీసీ అబ్జర్వర్ ఆధ్వర్యంలో సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమం..**

**కార్యకర్తల నుంచి అభిప్రాయ సేకరణ..**



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : కార్యకర్తలు, మండల, బ్లాక్ స్థాయి అధ్యక్షుల అభీష్టం మేరకే సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష నియామకం జరుగుతుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.బుధవారం అశోక్ నగర్ లోని సితార గ్రాండ్ హెూటల్ లో ఏఐసీసీ అబ్జర్వర్ సజరిట లైత్ ప్లాంగ్, పీసీసీ అబ్జర్వర్ జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంత్ రావు ఆధ్వర్యంలో పటాన్ చెరు నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సంఘటన్ సృజన్ అభియాన్ సమావేశంలో నీలం మధు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘటన్ సృజన్ అభియాన్ లో భాగంగా కార్యకర్తల అభిప్రాయాలు తీసుకుని జిల్లా అధ్యక్షులను ఎంపిక చేయడం శుభపరిణామన్నారు. ఈ ప్రక్రియ ద్వారా పార్టీ కోసం కష్టపడే నాయకుడిని జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకునే వెసలుబాటు కలుగుతుందన్నారు. సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గలా బ్లాక్, మండల, గ్రామ స్థాయి నాయకుల అభిప్రాయాలు తీసుకుని ఎంపిక చేసే అధ్యక్షుడికి మనమంతా సంపూర్ణంగా సహకరించాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ అధిష్టానం సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా ఎవరిని నియమించిన మనమంతా కలిసి పనిచేసి పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు ముజాహిద్ ఆలం ఖాన్, గాలి అనిల్ కుమార్, నియోజకవర్గ ఇన్చార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్, శశికళ యాదవరెడ్డి, %×చీఖజ% జిల్లా అధ్యక్షులు నరసింహ రెడ్డి, బ్లాక్, మండల అధ్యక్షులు,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..



## కాట శ్రీనివాస్ గౌడ్ అధ్యర్యంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుని (డీసీసీ)ఎంపికపై అభిప్రాయ సేకరణ

**పటాన్చెరు నియోజకవర్గ నాయకుల అభిప్రాయాలు సేకరించిన ఏఐసీసీ, పీసీసీ అబ్జర్వర్లు**

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : కాట శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుని ఎంపిక కార్యక్రమం అశోక్ నగర్ లోని సితార గ్రాండ్ హెూటల్ లో నిర్వహించబడింది.సంఘటన్ సృజన్ అభియాన్ సమావేశంలో కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుని (డీసీసీ) ఎంపిక ప్రక్రియ వేగం పుంజుకుంది. ఏఐసీసీ ఆదేశాల మేరకు, పీసీసీ సూచనల ప్రకారం అభిప్రాయ సేకరణ సమావేశాలు నిర్వహించారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ... జిల్లాలో అందరికీ ఆమోదయోగ్యమైన నాయకత్వాన్ని ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో ఈ సమావేశాలు చురుగ్గా సాగాయి. ఈ కార్యక్రమాల్లో ఏఐసీసీ సెక్రటరీ సంగారెడ్డి జిల్లా అబ్జర్వర్ జరిత ,జుక్కల్ శాసనసభ్యులు లక్ష్మీకాంతారావు నాయకులతో సమీక్ష జరిపారు. కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ– అభిప్రాయ సేకరణ డీసీసీ అధ్యక్షుని ఎంపికలో అందరికీ ఆమోదయోగ్యమైన, పార్టీ పట్ల నిబద్ధత కలిగిన, క్రమశిక్షణతో ఉన్న నాయకుడినే ఎంపిక చేస్తామని తెలిపారు.పార్టీ ఐక్యతను కాపాడుతూ, త్యాగం చేసిన, ప్రజలతో మమేకమైన నాయకత్వం అవసరమని స్పష్టం చేశారు. జిల్లా స్థాయి నుంచి గ్రామస్థాయి వరకు కాంగ్రెస్ శక్తిని పునరుద్ధరించేందుకు సమన్వయంగా పని చేయాలని అబ్జర్వర్లు సూచించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,మండల కాంగ్రెస్ అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు, ప్రతినిధులు పాల్గొన్నారు.

## అరికపూడి గాంధీ జన్మదిన సందర్భంగా పారిశుధ్య కార్మిక మహిళలకు చీరలను పంపిణి

**శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**



శేరిలింగంపల్లి అక్టోబర్ 15 (వాయిస్ టుడే): శేరిలింగంపల్లి నియోజకవర్గం కొండపూర్ డివిజన్ లోని మార్థండనగర్ లో స్థానిక నాయకులు పీ శ్రీనివాస్ చౌదరి, రంజినికాంత్ కట్ల, శ్రీనివాస్, బాలు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అరికపూడి గాంధీ జన్మదిన సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి శేరిలింగంపల్లి కార్పొరేటర్రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని ఏర్పాటుచేసిన కేక్ ను కట్ చేసి శుభాకాంక్షలు తెలియచేశారు.వీరితో పాటుగా ముఖ్య అతిథులుగా మాజీ కార్పొరేటర్ నీలం రవీందర్ ముదిరాజ్, చాంద్ పాషా పాల్గొన్నారు. అనంతరం పారిశుధ్య కార్మిక మహిళలకు చీరలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే గాంధీ ఆయురారోగ్యాలతో జీవించాలని, ప్రజలకు సేవలు చేస్తూ ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఖాదర్, శారద, లక్ష్మి, మధు, సంపత్, సుశీల, గౌతమ్ యాదవ్, సాయి, భరత్ పటేల్, సాయికుమార్ చారీ, సుబ్బారెడ్డి కాలనీవాసులు, కార్యకర్తలు, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## చిల్కానగర్ ఎం. పి.హెచ్.ఎస్ ప్రభుత్వ పాఠశాలకు ఉపాధ్యాయుల కొరత తీర్చండి: ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



ఉప్పల్( వాయిస్ టుడే ప్రతినిధి):– ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి కి చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ అభ్యర్థన మేరకు చిల్కానగర్ డివిజన్ లో నీ ఎం. పి.హెచ్.ఎస్ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉన్నదని పాఠశాలలో విద్యార్థిని విద్యార్థుల మంచి స్ట్రెంత్ ఉన్నదని దానికి అనుగుణంగా సరిపడా టీచర్లు లేరని 2024 – 25 ఎస్ఎస్సి ఫలితాల్లో 82 % ఉత్తీర్ణత సాధించారని,తెలుగు ఇంగ్లీష్ మీడియం కలిపి 44 మంది విద్యార్థులు పరీక్ష రాస్తే 36 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని పాఠశాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు అలేఖ్య 540 ,సౌమ్య 493 ,ప్రవీణ్ 485, సాధించి పాఠశాలకు మంచి పేరు తెచ్చారని పాఠశాలలో విద్యార్థుల ప్రాతిపదికన టీచర్లని అందించగలిగితే మంచి ఫలితాలు సాధించవచ్చని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి డిఇఓ విజయలక్ష్మి కి విన్నవించుకోవడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే డీఈవో కి ఇంగ్లీష్, ఫిజిక్స్, మరియు బయో సైన్స్ కి ఉపాధ్యాయుల కొరత ఉన్నదని వెంటనే భర్తీ చేసే ఏర్పాటు చేయమని తెలపడం జరిగింది. సానుకూలంగా స్పందించిన డీఈవో విజయలక్ష్మి వెంటనే ఉపాధ్యాయుల భర్తీ చేసే ఏర్పాటు చేస్తానని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారికి హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ మొదలగువారు పాల్గొన్నారు.

# నేటి నుండి పటాన్చెరులో ఎస్ జి ఎఫ్ క్రీడా సంబరాలు

**16 నుండి 18 వరకు రాష్ట్రస్థాయి వాలీబాల్, కబడ్డీ పోటీలు**

**తరలి రానున్న 33 జిల్లాల క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులు**

**తొలిసారి పటాన్చెరులో రాష్ట్రస్థాయి క్రీడలు..**

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పూర్తి స్థాయి ఏర్పాట్లు..**




పటాన్చెరు : నేటి నుండి 18వ తేదీ వరకు మూడు రోజుల పాటు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి వాలీబాల్, కబడ్డీ పోటీలకు పటాన్చెరు పట్టణంలోని మైత్రి మైదానం వేదికగా నిలవబోతోంది. స్వతహాగా క్రీడాకారుడు, క్రీడల పట్ల అత్యంత శ్రద్ధ కనబరిచే పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి ఎస్జీఎఫ్ క్రీడలకు మైత్రి మైదానాన్ని సిద్ధం చేశారు. సొంత నిధులతో క్రీడా పోటీలతోపాటు, క్రీడాకారులకు ఉచిత వసతి, భోజనం, ట్రోఫీలు, జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యే క్రీడాకారులకు ఆర్థిక సహకారం అందిస్తున్నారు.

33 జిల్లాల నుండి 400 మంది క్రీడాకారులు, 60 మంది శిక్షకులు, 160 మంది వ్యాయామ ఉపాధ్యాయులు క్రీడ సంబరాల్లో పాల్గొనబోతున్నారు.. మూడు రోజులపాటు అంగరంగ వైభవంగా వాలీబాల్, కబడ్డీ అంశాలలో ఈ పోటీలు జరగనున్నాయని స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ తెలిపారు.

**రాష్ట్రస్థాయి పోటీలకు ఆతిథ్యం ఇవ్వడం తమ అదృష్టం**

**పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

పటాన్చెరు నియోజకవర్గాన్ని క్రీడలకు కేంద్రంగా తీర్చిదిద్దాలన్న సమున్నత లక్ష్యంతో మొట్టమొదటిసారి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి పోటీలకు పటాన్చెరును వేదికగా నిలపడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వంతో పలుమార్లు చర్చించిన అనంతరం తమకు ఈ అవకాశం లభించింది. పటాన్చెరులో మొట్టమొదటిసారి జరగబోతున్న రాష్ట్రస్థాయి క్రీడా పోటీలను తిలకించేందుకు పెద్ద ఎత్తున క్రీడాభిమానులు రావాలని విజ్ఞప్తి చేస్తున్నాం. అతి త్వరలో మహిళల కబడ్డీ జాతీయ పోటీలకు పటాన్చెరు వేదికగా నిలవబోతుందని తెలియజేసేందుకు సంతోషకరంగా ఉంది. నియోజకవర్గంలోని ప్రతి క్రీడాకారుడిని రాష్ట్ర జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యేలా చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం.



## స్వర్గీయ ఏనుగుల చంద్రయ్య ప్రథమ వర్ధంతి

**మున్నూరు కాపు సేవా స్ఫూర్తికి నివాళులు**

హైదరాబాద్, మల్కాజిగిరి: యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి మున్నూరు కాపు (కాపు) నిత్యాన్నదాన సత్రం వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ ఏనుగుల చంద్రయ్య ప్రథమ వర్ధంతి సందర్భంగా బుధవారం మల్కాజిగిరిలోని వారి నివాసంలో స్మృతిసభ నిర్వహించారు. ఈ సందర్భంగా వేములవాడ మున్నూరు కాపు సత్రం డైరెక్టర్గా పనిచేసిన ఏనుగుల చంద్రయ్య సామాజిక సేవకు, భక్తి నిర్మాణాలకు చేసిన కృషిని స్మరించుకున్నారు. యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి మున్నూరు కాపు సత్రం నిర్మాణంలో ఆయన చేసిన సేవలను పలువురు నేతలు, సంఘ ప్రతినిధులు ప్రశంసించారు. వారి కుమారుడు ఇప్పుడు వేములవాడ శ్రీ రాజరాజేశ్వరీ మున్నూరు కాపు సత్రం డైరెక్టర్గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన తండ్రి అడుగుజాడల్లో నడుస్తానని, సత్రం అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు. శ్రీ రాజరాజేశ్వరీ మున్నూరు కాపు నిత్యాన్నదాన సత్రం వ్యవస్థాపక అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్, వేములవాడ ట్రస్ట్ కమిటీ సభ్యులు మరియు మున్నూరు కాపు సంఘ ప్రతినిధులు స్వర్గీయ ఏనుగుల చంద్రయ్య పటేల్ కి పుష్పాంజలి ఘటించారు. “మున్నూరు కాపు సమాజం అభ్యున్నతికి, సత్రాల స్థాపనకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయం,” అని సభ్యులు పేర్కొన్నారు.“వారికి స్వర్గప్రాప్తి కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాము,” అని అందరూ నివాళులర్పించారు.



## లిజూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించబోతోంది

**మణికొండ మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి విశ్వాసం**

జూబ్లీహిల్స్, 15 అక్టోబర్ (వాయిస్ టుడే) : జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీ నవీన్ యాదవ్ గారిని ఈరోజు ఆయన నివాసంలో మాజీ ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి గారు మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలే ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతున్నాయని, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం ఖాయమని అన్నారు. మణికొండ ప్రాంతానికి అతి సమీపంగా ఉన్న జూబ్లీహిల్స్ఓయూ నియోజకవర్గంలోని షేక్పేట్ ఓయూ కాలనీ తదితర శివారు ప్రాంతాల్లో తాము కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గారికి మద్దతుగా విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తామని రామకృష్ణారెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా నవీన్ యాదవ్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన వారిలో నార్సింగి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ శ్రీరాములు , నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ ఏర్పుల కుమార్, లక్ష్మి శ్రీ, నాయకులు ఘంఘాదర్ , హర్షవర్ధన్ రెడ్డి , గీత తదితరులు ఉన్నారు.



## వి.ఎం.ఆర్ కాపు సేవ సమితి కాపు వనభోజనం మహెూత్సవ ఆహ్వాన పత్రిక

కుత్బుల్లాపూర్, అక్టోబర్ 14(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజక వర్గం చింతల్ హెచ్.ఎం.టి కాలనీ శ్రీశ్రీశ్రీ నల్లపోచమ్మ తల్లి గుడి దగ్గర వి .ఎం .ఆర్ కాపు సేవ సమితి కాపు వనభోజనం మహెూత్సవ ఆహ్వాన పత్రిక బిజెపి నాయకులు గాజుల రామారం కార్పొరేటర్ రావుల శేషగిరి కి అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వి.ఎం.ఆర్ కాపు సేవా సమితి అధ్యక్షులు పాటే శ్రీనివాస రావు,విల్లా సూర్యనారాయణ మూర్తి అధ్యక్షులు, చెన్నంశెట్టి కోటేశ్వరరావు ఉపాధ్యక్షులు, సనక వెంకటేశ్వరరావు ఉపాధ్యక్షులు, పులిగడ్డ నాగ కిషోర్ జనరల్ సెక్రెటరీ, తోట రామ్మోహన్ ట్రెజరీ, గాజులు జగన్ జాయింట్ సెక్రెటరీ, పాలిశెట్టి శ్రీనివాస్ జాయింట్ సెక్రెటరీ, పప్పుల నాగరాజు జాయింట్ సెక్రెటరీ, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



**జూబ్లీహిల్స్ అసెంబ్లీ బిజెపి అభ్యర్థిగా నియమితులైన లంకాల దీపక్ రెడ్డిను కలిసి శుభాకాంక్షలు తెలియజేస్తున్న జూబ్లీహిల్స్ అసెంబ్లీ బిజెపి సీనియర్ నాయకులు బరిగల జ్ఞానేశ్వర్, పులి రామ్మోహన్, బడుగు సతీష్, నాగరాజ్, గణేష్ తదితరులు దీపక్ రెడ్డి గారికి శుభాకాంక్షలు తెలియడం జరిగింది.**

- జూబ్లీహిల్స్ ( వాయిస్ టుడే)



## అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి ): ఉప్పల్ డివిజన్లో అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయి. కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.అందులో భాగంగానే బుధవారం పరమేశ్వర్ రెడ్డి, రజితపరమేశ్వర్ రెడ్డి రామంతాపూర్లో శ్రీరామణపురం లో విస్తృతంగా పర్యటించారు. ఈ కాలనీలో 98 లక్షలతో జరుగుతున్న స్ట్రామ్ వాటర్ డ్రైన్ అభివృద్ధి పనులను డిఈ వెన్నెల గౌడ్,ఏఈ రాజ్ కుమార్, హెచ్ ఏం డబ్ల్యు ఎస్ డీజీఎం రజినీకాంత్ రెడ్డి ,మేనేజర్ శ్రీవాణి,డిఈ చందన తో కలిసి పరిశీలించారు. రామంతాపూర్ శ్రీరమణ పురం,చర్చి కాలనీ లో డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా కొత్త స్ట్రామ్ వాటర్ డ్రైనేజీ నిర్మాణం పనులు జరుగుతున్నాయి తొందరలోనే స్ట్రామ్ వాటర్ డ్రైనేజీ పనులు సీసీ రోడ్లు పూర్తి చేస్తామని కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమం లో శ్రీరామణపురం కాలనీ అధ్యక్షులు రాములు,పి రాఘవేందర్,లుకాస్,సుధాకర్, జానీ,బాల,బాబురావు ,సల్లా ప్రభాకర్ రెడ్డి,రత్నారెడ్డి ,పూస శ్రీనివాస్ ,లుధు రెడ్డి భాస్కర్,సంతోష్ ,పాండు ,సురేష్ ,ఆనంద్ ,కృష్ణ ,రాజు సాయిబాబా,టీ నవీన్ కుమార్ ,బాలస్వామి జార్జ్ యాదయ్య కృష్ణ స్వామి వెంకటరెడ్డి లింగస్వామి హరిప్రసాద్ రామకృష్ణ జయపాల్ రెడ్డి వినోద్ ఆరోగ్యమ్మ ఇన్నాశమ్మ మేరీ రోజు మేరీ లక్ష్మి మల్లమ్మ అంజనాదేవి తదితరులు పాల్గొన్నారు.



## హనుమంతరావు త్వరగా కోలుకోవడంతో డాక్టర్ హరి చరణ్ సంతోషం

హైదరాబాద్ : అక్టోబర్ 15బీ(వాయిస్ టూ డే): బాగ్ అంబర్పేటలోని సీసన్స్ హాస్పిటల్లో యూరిన్ ఇన్ఫెక్షన్తో బాధపడ్తున్న కాంగ్రెస్ సీనియర్ నేత హనుమంతరావుకు మూడు రోజులుగా సీనియర్ కన్సల్టెంట్ ఫిజీషియన్ డాక్టర్ హరిచరణ్ చికిత్స అందించారు. పూర్తి ఆరోగ్యంతో కోలుకున్న ఆయన ఈరోజు హాస్పటల్ నుండి డిశ్చార్జ్ అయి ఆరోగ్యంగా ఇంటికి వెళ్లారు. హనుమంతరావు త్వరగా కోలుకోవడంతో డాక్టర్ హరి చరణ్ సంతోషం వ్యక్తం చేశారు. హనుమంతరావు హరిచరణ్ కు కృతజ్ఞతలు తెలిపారు.



## ఓయూలో గ్లోబల్ టూరిజంపై 3 రోజుల అంతర్జాతీయ సదస్సు

### హాజరు కానున్న మంత్రులు...

సికింద్రాబాద్, అక్టోబరు15 (వాయిస్ టుడే ప్రతినిధి): ఉస్మానియా యూనివర్సిటీ లోని కామర్స్ విభాగం ఆధ్వర్యంలో గ్లోబల్ టూరిజం పై మూడు రోజుల అంతర్జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు సదస్సు కన్వీనర్ డైరెక్టర్ ప్రొఫెసర్ డీ. చెన్నప్ప తెలిపారు. ఈ మేరకు బుధవారం ఓయూ కామర్స్ కాలేజీలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో విరాలు వెల్లడించారు. మూడు రోజుల పాటు నిర్వహించే ఈ సదస్సును గురువారం రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకాటి శ్రీహరి ప్రారంభిస్తారని చెప్పారు. ఈ సదస్సుకు దేశ, విదేశాల నుంచి 200 మంది ప్రతినిధులు, రీసెర్చ్ స్కాలర్స్, విద్యార్థులు హాజరవుతారన్నారు. ఈ సమావేశంలో సదస్సు చైర్మన్ కామర్స్ విభాధిపతి ప్రొఫెసర్ ఎం.గంగాధర్,కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఇంద్రకంటి శేఖర్, ప్రొఫెసర్ పాట్రిక్, డాక్టర్ జీ. శ్రీనివాస్ రావు, డాక్టర్ కే. శ్రీనివాస్ పాల్గొన్నారు.



## బరంగ్ ఏడిగి వాసికి అబ్దుల్ కలాం అంతర్జాతీయ ఐకాన్ పురస్కారం

సికింద్రాబాద్, సెప్టెంబర్ 15 (వాయిస్ టుడే ప్రతినిధి): డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అంతర్జాతీయ ఐకాన్ పురస్కారం బరంగ్ ఏడిగి వాసి దమ్మని సాయిలు అందుకున్నారు. ఈ పురస్కారాన్ని వివిధ రంగాల్లో డాక్టర్, సైంటిస్టు, జర్నలిస్టు, ఉపాధ్యాయ, రైతు, మొదలగు మొదలగు రంగాలలో నిష్ణాతులైన వారికి ప్రధానం చేస్తారు. దమ్మని సాయిలు హైదరాబాద్లోని ఖైరతాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చరిత్ర అధ్యాపకుడిగా గా పనిచేస్తున్న డాక్టర్ ధమ్మని సాయిలు కు సావిత్రిబాయి పూలే ఫౌండేషన్ తరపున డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అంతర్జాతీయ ఐకాన్ అవార్డును జాతీయ బీసీ సంఘం అధ్యక్షుడు డాక్టర్ ఆర్ కృష్ణయ్య చేతులమీదుగా అందుకున్నారు. సంస్థ అధ్యక్షుడు డాక్టర్ మీనగ గోపి, ఉపాధ్యక్షుడు డాక్టర్ సి యాదగిరి చేతుల మీదుగా అవార్డు ప్రధానం చేయడం జరిగింది. ఈ పురస్కారాన్ని అందుకోవడం ఎంతో సంతోషం ఇచ్చిందని డాక్టర్ ధమ్మని సాయిలు చెప్పారు. ఈ సందర్భంగా పురస్కరించుకొని సహ ఉద్యోగులు, ఉస్మానియా యూనివర్సిటీ మిత్రులు , అధ్యాపక బృందం అందరూ డాక్టర్ దమ్మని సాయిలు ను అభినందించారు.

# గీతంలో ప్రపంచ మానసిక ఆరోగ్య వారోత్సవాలు

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : గీతం స్కూల్ ఆఫ్ సోషల్ సైన్సెస్ లోని అప్లైడ్ సైకాలజీ విభాగం ఈనెల 10-16వ తేదీ వరకు ప్రపంచ మానసిక ఆరోగ్య వారోత్సవాలను నిర్వహిస్తోంది. ఇది ప్రపంచ మానసిక ఆరోగ్య విద్య, అవగాహన, సామాజిక వివక్షకు వ్యతిరేకంగా బలమైన వాదనను ప్రోత్సహించాలని లక్ష్యించారు. 'మానసిక ఆరోగ్యం లేకుండా సంతోషంగా ఉండలేరు' అనే నినాదంతో, ముఖ్యంగా సంక్షోభాల సమయంలో వ్యక్తుల మానసిక శ్రేయస్సుకు మద్దతు ఇవ్వడం చాలా ముఖ్యమని, అది ప్రాణాలను కాపాడడమే గాక మానసిక దృఢత్వాన్ని పెంపొందిస్తుందని, వ్యక్తులు, సమాజాలను బలపరుస్తుందని విశ్వసిస్తున్నారు.

వారం రోజుల కార్యక్రమాలలో భాగంగా, మనస్తత్వ శాస్త్ర విద్యార్థులు ఒత్తిడి, ఆదర్శ లేదా నిజమైన స్వీయ ఆందోళనను అర్థం చేసుకోవడంపై ఆర్ట్ థెరపీ కార్యశాలబీ కెరీర్, ఆరోగ్యం, శ్రేయస్సు, తెలివితేటలు, వ్యక్తిత్వం, సంబంధాలపై మానసిక స్థితిని పరీక్షించే మైండ్ క్విస్ట్బీ వివక్ష, సంస్కృతి, మనస్సును విప్పడంపై ఆతిథ్య ఉపన్యాసం, ఓ సరదా స్కిట్, ఓపెన్ మైక్ వంటి పలు ముఖాముఖి, సృజనాత్మక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. వీటితోపాటు రిజల్యూషన్, కృతజ్ఞతా చెట్టు, భావోద్వేగాల బూత్, బయో-మోడల్ ప్రెజెంటేషన్, లెటర్స్ టు యువర్ ఫ్యూచర్ సెల్ఫ్ వంటివి కూడా నిర్వహించారు. ఇవన్నీ ఆత్మపరిశీలన, సానుభూతిని పెంపొందించేలా రూపొందించారు. అధ్యాపకులు విద్యార్థులకు మార్గనిర్దేశం చేసి ప్రేరేపించడమే గాక, రోజువారీ జీవితంలో స్వీయ సంరక్షణ, భావోద్వేగ సమతుల్యత, మానసిక శ్రేయస్సు యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు.

### మానసిక సమస్యలపై ప్రజా అవగాహన అవశ్యం:



డాక్టర్ దల్జీత్ కౌర్

మానసిక ఆరోగ్యం గురించి చర్చించడంలో దాపరికం లేకుండా వ్యవహరించడం, సహాయం కోరడానికి సంకోచించకూడదనే ప్రజా అవగాహన ప్రయత్నాలు ముడిపడి ఉన్నాయని కన్సల్టెంట్ సైకియాట్రిస్ట్, డాన్ హెల్తీ మైండ్స్ వ్యవస్థాపకురాలు డాక్టర్ దల్జీత్ కౌర్ అన్నారు. ప్రపంచ మానసిక ఆరోగ్య వారోత్సవంలో భాగంగా, బుధవారం ఆమె గీతంలో 'వివక్ష, సంస్కృతి, మనస్సు విప్పడం'పై ఆతిథ్య ఉపన్యాసం చేశారు. ఇంగ్లాండ్ యొక్క టైమ్ టు చేంజ్ ప్రచారం గురించి చెబుతూ, మానసిక అనారోగ్యాన్ని బలహీనతగా భావించే సామాజిక పక్షపాతాలను ఎదుర్కోవడానికి స్వీయ కథలు, భాషా సంస్కరణల ప్రాముఖ్యతను ఆమె ప్రముఖంగా ప్రస్తావించారు. సంస్కృతిని మానసిక శ్రేయస్సు కోసం వనరుగా చూడవలసిన అవసరాన్ని ఆమె నొక్కి చెప్పారు. అభిజ్ఞా చికిత్స అంతర్గత వివక్ష చూపకుండా ప్రతికూల అవగాహనలను సమర్థవంతంగా తగ్గించగలదని, మానసిక వ్యాధి బారిన పడిన యువతకు మద్దతు ఇవ్వడానికి వివక్ష చూపని విధానాన్ని అందిస్తుందని డాక్టర్ కౌర్ తేల్చి చెప్పారు.



## అనుమతులకు విరుద్ధంగా కొనసాగుతున్న రేసోనెన్స్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలి

### గద్దల అంజిబాబు

సికింద్రాబాద్, అక్టోబర్ 15 (వాయిస్ టుడే ప్రతినిధి): అనుమతులకు విరుద్ధంగా హైదరాబాద్, మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల పరిధిలో పలు చోట్ల కొనసాగుతున్న రేసోనెన్స్ ఇంటర్మీడియట్ కళాశాలలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఓయూ జేఏసీ నాయకులు గద్దల అంజిబాబు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకులతో కలిసి బుధవారం రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి ని కలసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా అంజిబాబు మాట్లాడుతూ రేసోనేన్స్ కళాశాల యాజమాన్యం విద్య హక్కు చట్టాన్ని తుంగలో తొక్కి, ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ పిల్లల జీవితాలతో ఆటలాడుతుందని ఆయన మండిపడ్డారు. నిబంధనలకు విరుద్ధంగా కళాశాలలను నడిపించడమే కాకుండా విద్యార్థుల నుండి లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కళాశాలపై గతంలో ఎన్ని పీర్యాదులు చేసిన పట్టించుకోలేదని చెప్పారు. అవినీతి అధికారుల ఆశీస్సులతో రేసోనేన్స్ కళాశాల యాజమాన్యం ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తుందని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రేసోనేన్స్ కాలేజీలపై న్యాయ విచారణ జరిపించి చట్టపరమైన చర్యలు తీసుకొని కళాశాలలను మూసివేయాలని డిమాండ్ చేశారు. వినతి పత్రం అందించిన వారిలో ఓయూ విద్యార్థి నాయకులు జక్కుల మధు,పవన్,నవీన్,మౌర్య, అంబేద్కర్,పాల్వాయి విజయ్, దుబ్బాక సురేష్, కృష్ణ, అర్జున్,రవి తదితరులు ఉన్నారు.

## జూబ్లీహిల్స్ ఎన్నికలలో బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డిదే గెలుపు

### మేకల సారంగపాణి



సికింద్రాబాద్, అక్టోబర్ 15 (వాయిస్ టుడే ప్రతినిధి): బిఆర్ఎస్ కాంగ్రెస్ పరిపాలనపై విసుగు చెందిన ప్రజలు బిజెపిని గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని, జూబ్లీహిల్స్ ఎన్నికలలో బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి గెలుపు ఖాయమని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి, ఉపాధ్యక్షులు రాచమల్ల కృష్ణమూర్తి అన్నారు. ఈ మేరకు బుధవారం లంకల దీపక్ రెడ్డి నీ కలిసి అభినందించారు. బుధవారం అధికారికంగా బిజెపి అభ్యర్థిగా లంకల దీపక్ రెడ్డి జాతీయ నాయకత్వం ప్రకటించిందని సికింద్రాబాద్ నియోజకవర్గానికి చెందిన సుమారు 38 మంది నాయకులు జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎర్రగడ్డ డివిజన్లో గత మూడు నెలల నుండి బిజెపి గెలుపు కోసం పనిచేస్తున్నామని, దీపక్ రెడ్డి సమర్థుడని,ఆయన చేసిన సేవలు వల్ల సునాయాసంగా గెలుస్తాడని మేకల సారంగపాణి చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి శక్తి కేంద్రం ఇన్చార్జిలు రాచమల్ల కృష్ణమూర్తి, కనకట్ల హరి, ప్రకాష్ గౌడ్, కన్నా బిరామ్, ప్రభు గుప్తా, గణేష్ ముదిరాజ్, శారద మల్లేష్, కొల్లి నాగేశ్వరరావు, ఆకారం రమేష్, అంబాల రాజేశ్వరరావు నీలం శ్రీనివాస్, సేతు మహేష్,సాయి దత్తు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆరోగ్యంగా ఉంటే ఆరోగ్యవంతమైన పిల్లలు పుడతారు

### - ఉప్పల్ కార్పొరేటర్ మందముల్ల రజిత పరమేశ్వర్ రెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- మహిళలు ఆరోగ్యంగా ఉంటే బలమైన కుటుంబాలు ఏర్పడతాయని, తద్వారా బలమైన భారతదేశాన్ని నిర్మించుకోవచ్చని ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి అన్నారు. ఉప్పల్ విజయపురి కాలనీ మరియు రామంతాపూర్ వార్డ్ ఆఫీస్ లో సత్య సాయి సేవ సమితి ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు సామూహిక సీమంతాలు అన్నప్రాసన అక్షరాభ్యాసం రజిత పరమేశ్వర్ రెడ్డి నిర్వహించారు.అంగన్వాడీ వ్యవస్థ ద్వారా శారీరకంగా, మానసికంగా బలహీనంగా ఉన్న పిల్లలను, గర్భిణీలను, బాలింతలను శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపరచి తద్వారా ఆరోగ్యకరమైన సమాజం ఏర్పరచి బలమైన భారతదేశం రూపొందించబడాలనే ఉద్దేశ్యంతో నాటి ప్రధాని ఇందిరాగాంధీ ,రాజీవ్ గాంధీ,వాజపేయి నిర్దేశించారు.

ఈరోజు కూడా మహిళలు ఆరోగ్యంగా ఉంటే బలమైన కుటుంబాలు ఏర్పడడం ద్వారా బలమైన భారతదేశాన్ని నిర్మించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. అవగాహన లేకపోవడంతో గర్భిణీలు సరైన పోషక ఆహారం తీసుకోకపోవడం వలన వారి కడుపులో పెరుగుతున్న బిడ్డ ఆరోగ్యంగా ఉండటం లేదు, తల్లి ఆరోగ్యంగా ఉండటం లేదు అనే ఉద్దేశ్యంతో వెయ్యి రోజుల పాటు ఈకార్యక్రమాన్ని నిర్వహించడం ద్వారా బిడ్డకు



రెండేళ్ళ వయసు వరకూ సంరక్షించే విధంగా కార్యక్రమం రూపొందించబడిందన్నారు. పూర్వీకులు చెప్పిన విధానాలు వదిలిపెట్టి విదేటశీ సంస్కృతికి అలవాటు పడి జంక్ పుడ్స్ తినడం వలన కూడా ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయన్నారు.

గర్భిణీ స్త్రీల ఆలనా పాలనా, పోషక ఆహారం అందించే భాధ్యతను పురుషులు తీసుకోవాలన్నారు. గర్భిణీలకు, మహిళలకు ప్రధాన సమస్యగా ఉన్న రక్తహీనతను పోగొట్టుకోడానికి ప్రకృతి అందించిన అనేక పోషక ఆహార పదార్ధాలను తీసుకోవాలి తప్పించి మందులపై ఆధారపడటం శ్రేయస్కరం కాదన్నారు. శారీరక బలంతో బాటు మానసిక బలం పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

రాష్ట్రీయ పోషణ మాసం కార్యక్రమానికి ప్రభుత్వం వేల కోట్ల రూపాయిలు ఖర్చు చేస్తుందన్నారు.అంగన్వాడీలు మూస విధానంలో కాకుండా గర్భిణీలకు, బాలింతలకు అవగాహన పెంచవలసి ఉందన్నారు.వారు తీసుకోవలసిన ఆహారం గురించి ప్రభుత్వం ఇచ్చిన మెనూ గురించి అవగాహన కల్పించాల్సిన భాధ్యత అంగన్వాడీలదేనని ఆమె పేర్కొన్నారు.సీమంతం కార్యక్రమం ద్వారా గర్భిణీలలో ఆనందం, ఉత్సాహం నింపాలి తద్వారా వారు ఆరోగ్యకరమైన బిడ్డకు జన్మనివ్వాలనే ఉద్దేశ్యంతో ఈ ఆలోచన చేయడం జరిగిందన్నారు.జన్మనిచ్చిన తర్వాత తల్లి బిడ్డకు తల్లిపాలు ఇవ్వడం అత్యంత శ్రేయస్కరమని,తల్లిపాలు మంచి యాంటీబయోటికన్నారు. బ్రెస్ట్ క్యాన్సర్ బారిన పడకుండా ఉండాలంటే బిడ్డకు పాలు ఇవ్వడం ఉత్తమ మార్గంఅని ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. రామంతాపూర్ వార్డ్ ఆఫీస్ లో సత్య సాయి ట్రస్ట్ ఆధ్వర్యం లో,ఉప్పల్ విజయపురి కాలనీలో స్టేట్ కోర్డినేటర్ మెర్విన్ సోహిని అల్వాల్ సిడిపిఓ స్వాతి,సూపర్ వైజర్ వేంకట రమణ,ఉప్పల్ పీహెచ్సీ మెడికల్ సూపర్ వైజర్ ప్రమీల ,కాలనీ వాసులు రమాదేవి,రాజేశ్వరి,తల్లులు,గర్భిణిలు,ఉప్పల్ సెక్టార్ అంగన్వాడీటీచర్లు,కమ్యూనిటీ ఎడ్యుకేటర్ విజయ పాల్గొన్నారు.

# మానవ ఆరోగ్యంపై సూక్ష్మజీవులదే కీలక పాత్ర

**పద్మ విభూషణ్ డాక్టర్ డి. నాగేశ్వర్ రెడ్డి....**

**ఓయూలో మైక్రోబయాలజీ డిపార్ట్మెంట్ స్వర్ణోత్సవ వేడుకలు**

**మైక్రోబియల్ టెక్నాలజీ ప్రారంభమైన అంతర్జాతీయ సదస్సు.....**




సికింద్రాబాద్, అక్టోబర్ 15 (వాయిస్ టుడే ప్రతినిధి): మానవ ఆరోగ్యం, రోగాలకు సంబంధించి సూక్ష్మజీవులు కీలక పాత్ర పోషిస్తాయని ప్రముఖ ఉదరకోశ వ్యాధుల నిపుణులు, పద్మ విభూషణ్ డాక్టర్ డి. నాగేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ మైక్రోబయాలజీ డిపార్ట్మెంట్ స్వర్ణోత్సవాలను పురస్కరించుకొని ఓయూ మైక్రో బయాలజీ శాఖ, అసోసియేషన్ ఆఫ్ మైక్రోబయాలజిస్ట్ ఇండియా హైదరాబాద్ యూనిట్ ఆధ్వర్యంలో సంయుక్తంగా ఎమర్జింగ్ మైక్రోబియల్ టెక్నాలజీస్ ఫర్ వన్ హెల్త్ అనే అంశంపై ఓయూ ఠాగూర్ ఆడిటోరియంలో అంతర్జాతీయ సదస్సు ప్రారంభమైంది. సదస్సుకు ముఖ్య అతిథిగా డాక్టర్ డి. నాగేశ్వర్ రెడ్డి హాజరై మాట్లాడారు. "గట్ మైక్రోబయాట" అనేది శక్తి సేకరణ, జీర్ణక్రియ, రోగ నిరోధక శక్తి, మానసిక ఆరోగ్యం, హృదయ సంబంధిత అంశాలపై తెలియజేస్తుందని వివరించారు. సహజ ప్రసవం, చిన్నారులకు తల్లిపాల వినియోగం, సమపాళ్లలో ఆహారం తీసుకోవడం, తక్కువ మోతాదులో యాంటీ బయాటిక్ మందులను వాడడం మొదలైన వాటి వల్ల మైక్రోబియల్ డైవర్సిటీ ని కలిగి ఉండవచ్చునని చెప్పారు. ఉదరకోశ వ్యాధుల నిపునినిగా తన అనుభవాలను శాస్త్రీయ ఫలితాలను వివరిస్తూ క్లెబి సెల్లా అనేది ఆటో బ్రువారి సింద్రోంకు కారణం అవుతుందన్నారు. సదస్సు కన్వీనర్, ఓయూ మైక్రో బయాలజీ హెడ్ ప్రొఫెసర్ బి. బీమా మాట్లాడుతూ ఓయూలో మైక్రోబయాలజీ డిపార్ట్మెంట్ ప్రారంభమై 50 సంవత్సరాల అవుతుందనీ, ఈ నేపథ్యంలోనే ఓయూ మైక్రో బయాలజీ డిపార్ట్మెంట్ గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్స్ నిర్వహించడంతోపాటు ఏ ఎమ్ ఐ తో కలిసి అంతర్జాతీయ సదస్సు నిర్వహిస్తున్నామని వివరించారు. ఈ సదస్సు ద్వారా మైక్రో బయాలజీ రంగంలో మరిన్ని పరిశోధనలు, ఆవిష్కరణలు చేయడానికి ఉపయోగపడుతుందన్నారు ఓయూ బిసి ప్రొఫెసర్ కుమార్ మాట్లాడుతూ మైక్రోబయాలజీ రంగంలో ప్రత్యేక ఆవిష్కరణలు చేస్తూ పర్మంటేషన్ టెక్నాలజీ, పేటెంట్స్ కలిగి ఉండడంతో పాటు పలు సంస్థలతో కలిసి పరిశోధనలు చేస్తున్న ఓయూ మైక్రో బయాలజీ డిపార్ట్మెంట్ అధ్యాపకులను వి సి అభినందించారు.

సదస్సుకు గౌరవ అతిథిగా హాజరైన అసోసియేషన్ ఆఫ్ మైక్రోబయాలజిస్ట్ ఇండియా అధ్యక్షులు డాక్టర్ అనిల్ పుణ్య మాట్లాడుతూ వినాశకర సూక్ష్మజీవులపై మైక్రో బయాలజిస్ట్ లు విశేష కృషి చేస్తున్నారని తెలిపారు. అకాడమిక్స్ తో పాటు పరిశ్రమలతో కలిసి పనిచేయాలని మైక్రో బయాలజిస్టులను ఆయన సూచించారు. ఓయూ ఓ ఎస్ డి, సైన్స్ ఫ్యాకల్టీ డీల్ ప్రొఫెసర్ జితేంద్ర కుమార్ నాయక్ మాట్లాడుతూ ప్రజారోగ్యంపై మైక్రో బయాలజిస్ట్ చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వివిధ దేశాల నుంచి వచ్చిన ప్రతినిధులతో పాటు దేశవ్యాప్తంగా వివిధ యూనివర్సిటీల నుంచి వచ్చిన ప్రొఫెసర్స్ ,రీసెర్చ్ స్కాలర్స్, ఇండస్ట్రీల ప్రతినిధులు, సైంటిస్టులు తదితరులు పాల్గొన్నారు.



## 'బీసీ రిజర్వేషన్ల సాధన సమన్వయ జేఏసీ ఆవిర్భావం

### 18న రాష్ట్ర బంద్‌కు పూర్తి మద్దతు

### జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు, జేఏసీ చైర్మన్ దుంద్ర కుమారస్వామి

హైదరాబాద్, అక్టోబర్ 15: జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుంద్ర కుమారస్వామి నేతృత్వంలో బుధవారం కాచిగూడలో జరిగిన బీసీ సంఘాల ప్రతినిధుల సమావేశంలో 'బీసీ రిజర్వేషన్ల సాధన సమన్వయ జేఏసీ' ఆవిర్భావం జరిగింది. జేఏసీ చైర్మన్ గా దుంద్ర కుమారస్వామిని సమావేశంలో పాల్గొన్న యువజన నేతలు, కుల సంఘాల రతినిధులు, న్యాయవాదులు, ఆటో డ్రైవర్లు, వివిధ కార్మిక సంఘాల ప్రతినిధులు, బీసీ ఉద్యోగుల, మహిళా సంఘాల ప్రతినిధులు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు, జేఏసీ చైర్మన్ దుంద్ర కుమారస్వామి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే ఇవ్వడం దారుణమని అన్నారు. హైకోర్టు ఇచ్చిన స్టేకు వ్యతిరేకంగా రాజ్యసభసభ్యులు ఆర్.కృష్ణయ్య నేతృత్వంలోని జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు ఈ నెల 18న జరిగే తెలంగాణ రాష్ట్ర బంద్ కు బీసీ రిజర్వేషన్ల సాధన సమన్వయ జేఏసీ పూర్తి మద్దతు ప్రకటిస్తుందని తెలిపారు. 16న గురువారం జేఏసీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించి పూర్తి స్థాయిలో పనిచేయడానికి రాష్ట్ర స్థాయి జేఏసీ కమిటీని ప్రకటిస్తామని ఆయన పేర్కొన్నారు. జేఏసీని గ్రామ స్థాయి వరకు తీసుకువెళ్లి 42 శాతం బీసీ రిజర్వేషన్లు సాధించే వరకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆయన అన్నారు. బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న అగ్రకుల నేతలకు ఓటు ద్వారానే బీసీలు తగిన గుణపాఠం చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని ఆయన హెచ్చరించారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా, ఏ ఎన్నికలు జరిగినా జనరల్ స్థానాల్లో బీసీలు పోటీ చేసి అగ్రకులాలకు రాజకీయమే లేకుండా చేస్తామని అన్నారు. బీసీల సంఘటిత శక్తి ఎలా ఉంటుందో అగ్రకులాల వారికి ఓటు ద్వారా చెబుతామని హెచ్చరించారు. బీసీల ఆత్మగౌరం, సమావన హక్కుల కోసం పోరాటం కొనసాగుతుందని అన్నారు. కార్యక్రమంలో బీసీ నేతలు రూబీన్ గౌడ్, శివాజీ, రాజేష్, శ్రీనివాస్, కృష్ణ, మహేష్, వెంకటేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి కూస రవీందర్ దరఖాస్తు



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి అక్టోబర్ 15: కాంగ్రెస్ పార్టీ పునర్నిర్మాణం కోసం ఏఐసీసీ పిలుపుమేరకు సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా నూతన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షునిగా బోయిన్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ శాఖ ఆధ్వర్యంలో ఎఐసిసి అబ్జర్వర్ శ్రీనివాస్ విమన్నే కు మంగళవారం గంగాధర లో ముఖ్య కార్యకర్తల సమావేశం లో కాంగ్రెస్ పార్టీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు కూస రవీందర్ దరఖాస్తు చేశారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా రాజకీయంలో ఉన్నాననీ 1996 నుండి 2001 వరకు కొదురుపాక పిఎసిసి డైరెక్టర్ గా 2006 నుండి 2011 వరకు నా శ్రీమతి కూస పద్మ కొదురుపాక ఎంపీటీసీగా 2013 నుండి 2018 వరకు నేను సర్పంచ్ గా 2014 నుండి 2018 వరకు బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ గా 2018 నుండి 2022 వరకు కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీగా 2022 ఇప్పటివరకు కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షునిగా పనిచేస్తున్నానని అన్నారు. అలాగే రాజన్న సిరిసిల్ల జిల్లాలో మిడ్ మానేరు నిర్వాసితుల సమస్యలపై ఎన్నో పోరాటాలు చేసి వంటావార్పు చేశామని గుర్తు చేశారు.ఆమరణ నిరాహార దీక్ష చేశాం నీలోజి పల్లి నుండి సిరిసిల్ల వరకు పదివేల మందితో పాదయాత్ర నిర్వహించి నిర్వాసితుల సమస్యలపై ఎన్నో ఉద్యమాలు చేశానని అన్నారు. నాకు సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి ఇవ్వాలని కోరినట్లు ఆయన తెలిపారు.

# కోత లేకుండానే ఆధునిక వైద్యం

**ఇంటర్వెన్షనల్ రేడియాలజీతో మెదడు నుంచి కాలి వరకు చికిత్స సాధ్యం**

**యశోద హాస్పిటల్ డాక్టర్ శ్రీ హరిష్**

కరీంనగర్ : శస్త్రచికిత్స అవసరం లేకుండా కేవలం రక్తనాళాల ద్వారా సూక్ష్మ పరికరాలతో చికిత్స చేసే అత్యాధునిక వైద్య విధానమే ఇంటర్వెన్షనల్ రేడియాలజీ (ఐఆర్) అని యశోద హాస్పిటల్స్ ప్రముఖ ఇంటర్వెన్షనల్ రేడియాలజిస్ట్ డాక్టర్ శ్రీ హరిష్ వంకాయలపాటి తెలిపారు. ఇది వైద్య రంగంలో ఒక విప్లవమని, భవిష్యత్తు వైద్యానికి మార్గదర్శకంగా నిలుస్తుందని పేర్కొన్నారు. బుధవారం నగరంలోని యశోద ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

ఒక చిన్న రంధ్రం ద్వారా శరీరంలోని రక్తనాళాల్లోకి ప్రవేశించి, ప్రత్యేక పరికరాల సహాయంతో వ్యాధి ఉన్న ప్రదేశాన్ని కచ్చితంగా గుర్తించి చికిత్స చేస్తాం. దీనివల్ల పెద్ద శస్త్రచికిత్స అవసరం ఉండదు. రోగి త్వరగా కోలుకుంటారు, నొప్పి, ప్రమాదం కూడా చాలా తక్కువ అని వివరించారు.

ఇటీవల మెదడులోని రక్తనాళం పగిలిన (ఇంట్రాక్రానియల్ అన్యూరిజం) ఒక రోగికి ఎండోవాస్క్యులార్ కాయిలింగ్ పద్ధతిలో చికిత్స చేసి ప్రాణాలు కాపాడినట్లు తెలిపారు. తల తిరగడం, మత్తు, చెమటలు పట్టడం వంటి లక్షణాలతో వచ్చిన ఆ రోగికి ఎంఆర్ఐ, సీటీ ఆంజియో పరీక్షలు చేయగా




రక్తనాళం పగిలినట్లు తేలిందన్నారు. వెంటనే డిజిటల్ సబ్‌ట్రాక్షన్ ఆంజియోగ్రామ్ (డీఎస్ఏ) చేసి, కాయిల్స్ ఉపయోగించి బలహీనపడిన రక్తనాళాన్ని మూసివేశామని చెప్పారు. పెద్ద శస్త్రచికిత్స లేకుండానే రక్తస్రావాన్ని అరికట్టగలిగామని, రోగి సురక్షితంగా డిశ్చార్జ్ అయ్యారని వివరించారు.

ఇంటర్వెన్షనల్ రేడియాలజీ ద్వారా శరీరంలోని ప్రతి అవయవ వ్యవస్థలోనూ చికిత్స అందించవచ్చున్నారు. ఆయా విభాగాల వారీగా చికిత్సల వివరాలు వెల్లడించారు.

**మెదడు, నాడీవ్యవస్థ:** స్ట్రోక్‌లో రక్తగడ్డను తొలగించడం (థ్రాంబెక్టమీ), మెదడు అన్యూరిజం కాయిలింగ్, కెరోటిడ్ స్టెంటింగ్. కాళ్లలో రక్తనాళాల పూడికలకు ఆంజియోప్లాస్టీ, స్టెంటింగ్, డీప్ వెయిన్ థ్రాంబోసిస్ (డీవీటీ) తొలగింపు, ఊపిరితిత్తుల ఎంబోలిజం చికిత్స.

కణితుల్లోకి నేరుగా కీమోథెరపీ , రేడియోథెరపీ ఇవ్వడం, కాలేయం, కిడ్నీ, ఊపిరితిత్తులకు పోర్టల్ హైపర్‌టెన్షన్‌కు టిప్స్ షంట్, పైత్యరస నాళాల్లో అడ్డంకులకు స్టెంటింగ్, జీర్ణాశయంలో రక్తస్రావానికి ఎంబోలైజేషన్.

**మూత్రపిండాలు, పునరుత్పత్తి వ్యవస్థ:** కిడ్నీలో బ్లాక్‌లకు నెఫ్రోస్టమీ, గర్భాశయ ఫైబ్రాయిడ్లు, ప్రోస్టేట్ సమస్యలకు ఎంబోలైజేషన్, వరికోసిల్ చికిత్స.

ప్రమాదాల వల్ల కలిగే అంతర్గత రక్తస్రావం, ప్రసవానంతర అధిక రక్తస్రావాన్ని ఎంబోలైజేషన్ ద్వారా నివారించడం. వెన్నెముక పగుళ్లకు వెర్టిబ్రోప్లాస్టీ, కైఫోప్లాస్టీ ద్వారా చికిత్స.

**ఛాతీ సంబంధిత సమస్యలు:** ఊపిరితిత్తుల కణితులు, బ్రాంకియల్ రక్తస్రావం, ప్ల్యూరల్ ఎఫ్యూషన్ వంటి సమస్యలకు పరిష్కారాలు.

భవిష్యత్తు వైద్యమంతా కనిష్ఠ ఇన్వేసివ్ విధానాలపైనే ఆధారపడి ఉంటుందని డాక్టర్ హరిష్ అన్నారు. పెద్ద శస్త్రచికిత్సలు లేకుండా రోగికి భద్రత, వేగవంతమైన కోలుక, మెరుగైన జీవన ప్రమాణాలు అందించడమే మా లక్ష్యం అన్నారు. ఈ సమావేశంలో సిబ్బంది పాల్గొన్నారు.



## బీసీ రిజర్వేషన్ల సాధనకై విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ

### బీసీ విద్యార్థి జేఏసీ నాయకుడు సైదులు

సికింద్రాబాద్, అక్టోబర్ 15 (వాయిస్ టుడే ప్రతినిధి): 42% బీసీ రిజర్వేషన్ల సాధనకై విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణపై బీసీ విద్యార్థి జేఏసీ నాయకుడు సైదులు ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీలోని ఆర్ట్స్ కళాశాల లో రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించారు. రౌండ్ టేబుల్ సమావేశానికి తెలంగాణ క్రాంతి దళ్ అధ్యక్షుడు పృథ్వీరాజ్ పాల్గొని మాట్లాడారు. బీసీ రిజర్వేషన్ బిల్లును కోర్టులో కొట్టేస్తారన్న విషయం ప్రతి ఒక్కరికి తెలుసన్నారు. బీసీలు రాజ్యాధికారంలోకి రావాలన్న ఆలోచన ఏ ఒక్క పార్టీకి కూడా లేదని స్పష్టంగా కనిపిస్తుందన్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లును షెడ్యూల్ 9 లో చేర్చాలని కొట్లాడితే తప్ప ఈ బిల్లుకు ఓ పరిష్కారం లభించదని తెలిపారు. షెడ్యూల్ నైన్ లో పెట్టాలంటే బిజెపి ప్రభుత్వం మెడలు వంచాల్సిందే అని స్పష్టం చేశారు.బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ రాని యెడల ఉద్యమాల పురిటి గడ్డ ఉస్మానియా యూనివర్సిటీ నుండి మరో బీసీ ఉద్యమం మొదలవుతుందని హెచ్చరించారు. అక్టోబర్ 18న జరిగే తెలంగాణ రాష్ట్ర బంద్ కు బీసీ విద్యార్థి జేఏసీ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు.



## పంచాయతీ రాజ్ చట్టం 21(3) ఎత్తివేయాలి

### ఆల్ ఇండియా ట్రైబల్ జేఏసీ...

సికింద్రాబాద్, సెప్టెంబర్ 15 (వాయిస్ టుడే ప్రతినిధి): స్థానిక సంస్థల ఎన్నికల్లో పంచాయతీ రాజ్ చట్టం 21(3) నిబంధనను ఎత్తివేసి, ముగ్గురు పిల్లలు ఉన్నవారికీ పోటీ చేసే అవకాశం కల్పించాలని ఆల్ ఇండియా ట్రైబల్ జేఏసీ నాయకుడు సురేష్ నాయక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఆత్మగౌరవ వేదిక నాయకులు మాట్లాడుతూ, మంత్రి మండలి సమావేశంలో ఈ అంశంపై చర్చించి ప్రజానుకూల నిర్ణయం తీసుకోవాలన్నారు. ఎంతమంది పిల్లలు ఉన్నా ఎన్నికల్లో పోటీ చేసే హక్కు ప్రతి పౌరుడికీ ఉండాలని పేర్కొన్నారు. మాజీ సీఎం చంద్రబాబు పాలనలో ఈ నిబంధనలను ఎత్తివేసి ఎన్నికలు నిర్వహించిన సంగతి గుర్తుంచుకోవాలి. తెలంగాణలో కూడా అదే విధంగా నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఇక బీసీ రిజర్వేషన్ల సాధనకై బీసీ సంఘాలు ప్రకటించిన అక్టోబర్ 18వ తేదీ తెలంగాణ బంద్‌కు తాము సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు ఆల్ ఇండియా ట్రైబల్ జేఏసీ నాయకుడు సురేష్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ట్రైబల్ జేఏసీ రవీంద్ర నాయక్ ఓయూ జేఏసీ, పీహెచ్‌డీ స్కాలర్ బాబునాయక్, శరత్ నాయక్,రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.




## జనసేన నాయకుడు పులగం సుబ్బు పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న జనసేన నాయకులు

కూకట్ పల్లి, అక్టోబర్ 15(వాయిస్ టుడే): కూకట్ పల్లి నియోజకవర్గం కెపిహెచ్బి కాలనీ 5వ ఫేస్ కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన నాయకుడు పులగం సుబ్బు పుట్టినరోజు సందర్భంగా సుబ్బుతో కేక్ కట్ చేసి వారిని శాలువాతో సత్కరించి కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు మరియు వీర మహిళలు మరియు మిత్రులు. పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపాలరు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు మరియు వీర మహిళలు మరియు మిత్రులు పాల్గొన్నారు.



## బీసీలకు రిజర్వేషన్లు పెంచాలని...

లక్షెట్టిపేట,అక్టోబర్ 15: బీసీలకు రిజర్వేషన్లు పెంచాలని దశాబ్దాలుగా పోరాటం చేయడం మూలంగా రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లు పెంచుతూ జీవో నెంబర్ 9 ని విడుదల చేయగా,బీసీ రిజర్వేషన్ల పెంపును వ్యతిరేకిస్తూ కొంతమంది కోర్టులో కేసులు వేసి బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటున్నారని లక్షెట్టిపేట పట్టణ,మండల బీసీ ప్రజాసంఘాల నాయకులు అన్నారు.రిజర్వేషన్లను పెంచాలని బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ ఈనెల 18 న తెలంగాణా రాష్ట్ర బంద్ కు పిలుపునివ్వడం జరిగిందని తెలిపారు.బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ రక్షణ కల్పించాల్సిన ప్రభుత్వాలు బీసీల పట్ల చిన్నచూపు చూస్తున్నాయని,ఇలాంటి సమయంలో బీసీల భవిష్యత్తు కోసం,అలాగే బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ రక్షణ కల్పించాలనే ప్రధాన డిమాండ్లతో ఈనెల 18 న నిర్వహించే రాష్ట్ర బంద్ లో భాగంగా అన్ని వర్గాల ప్రజలు లక్షెట్టిపేట మండల,పట్టణంలోని బీసీ సంఘాలు,బీసీ ఉద్యోగ సంఘాలు,బీసీ విద్యార్థి సంఘాలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీసీ ప్రజా సంఘాల కన్వీనర్ కల్యాణం రవి,కుల సంఘాల నాయకులు అంకతి కిషన్,నడిమెట్ల రాజన్న, రాజగురు,కోమాకుల రవి,బండి రాజలింగు,చెరుకు వెంకన్న,తిప్పని మల్లేష్,ముత్తే ఆనంద్,చెరుకు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మనసేత్రం
హైదరాబాద్
గురువారం, 16 అక్టోబరు 2025

# బాలికలు సానుభూతితో కాదు పట్టుదల, ప్రతిభతో విజయం సాధించాలి: జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



కరీంనగర్,అక్టోబర్ 15 (వాయిస్ టుడే): బాలికలు సానుభూతితో కాకుండా పట్టుదలతో చదివి ప్రతిభ,నైపుణ్యంతో విజయం సాధించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలిక దినోత్సవ కార్యక్రమాన్ని కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ కష్టపడి చదివితేనే విజయం సాధించగలరని అన్నారు. బాలికలు వివిధ రంగాల్లో నైపుణ్యం సాధించి ధైర్యంగా ముందడుగు వేయాలని తెలిపారు.అమ్మాయిలు అనే సానుభూతి పొందరాదని, మగవారితో సమానంగా వివిధ పోటీల్లో నెగ్గాలనిసూచించారు. ఏది సాధించాలన్నా విద్యతో ముడిపడి ఉందని,అందువల్ల కష్టపడి ఇష్టంతో చదవాలని అన్నారు.బాలికల అందం వారి నైపుణ్యం,తెలివితేటలు,ధైర్య సాహసాల్లో ఉంటుందని తెలిపారు.అందువల్లే వినూత్నంగా బాలిక దినోత్సవం సందర్భంగా "మిస్ కరీంనగర్"పోటీలు నిర్వహించామని,ఈ పోటీలకు నైపుణ్యం, తెలివితేటలు ప్రామాణికంగాతీసుకున్నామని అన్నారు.సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో జిల్లా యంత్రాంగం అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తోందని అన్నారు. విద్యా రంగానికి పెద్దపీట వేస్తూ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి నిరంతరం పర్యవేక్షించడం అభినందనీయమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తూ నియోజకవర్గానికి ఒక ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను ఏర్పాటు చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు.అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ కృషి, పట్టుదలతో ఏదైనా సాధ్యమేనని అన్నారు. చదువుతో బాలికలు తమ జీవితాన్ని నచ్చిన విధంగా మార్చుకోవచ్చని తెలిపారు. విద్య ద్వారామహిళలు విభిన్న రంగాల్లో రాణిస్తూ ఆర్థిక సాధికారత సాధించవచ్చని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా పరిషత్,కేజీబీవీ,మోడల్ స్కూల్,గురుకుల,ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు చెందిన బాలికలకు"మిస్ కరీంనగర్" పోటీలు నిర్వహించారు.పాల్గొన్న వారిలో రన్నర్,విన్నర్ ను ఎంపిక చేసి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చేతుల మీదుగా అవార్డు పంపిణీ చేశారు.పాల్గొన్న వారందరికీ సర్టిఫికెట్లు,మెమెంటోలు ప్రదానం చేశారు.జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి స్వయంగా ఆలపించిన "ఓ చిన్ని పిచ్చుక.చిన్నారి పిచ్చుక" వీడియో పాటను ఈ సందర్భంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ రాంబాబు,సిడబ్ల్యూసి చైర్ పర్సన్ ధనలక్ష్మి,డిసిపిఓ పర్వీన్ పాల్గొన్నారు.

## కరీంనగర్ నాకా చౌరస్తాలో అబ్దుల్ కలాం విగ్రహం ఏర్పాటు చేయాలి

**బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్**



కరీంనగర్,అక్టోబర్ 15(వాయిస్ టుడే): కరీంనగర్ పట్టణంలోని నాకా చౌరస్తాలో మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహం ఏర్పాటు చేయాలని బిజెపి మైనారిటీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్ కోరారు.ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ పత్రిక ప్రకటన విడుదల చేశారు.భారత పదకొండవ రాష్ట్రపతి గా పనిచేసిన అబ్దుల్ కలాం అంతకుముందు రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ,భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో )లో ఏరోస్పేస్ ఇంజనీర్ గా పనిచేశారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.1998లో భారత దేశ పొక్రాన్.2, అను పరీక్షల్లో కీలకమైన సంస్థగత,సాంకేతికలో అబ్దుల్ కలాం కీలక పాత్ర పోషించారన్నారు.అందుకే అబ్దుల్ కలాం దేశానికి చేసిన సేవలు మరువలేనివన్నారు.అబ్దుల్ కలాం భావితరాలకు గుర్తుండిపోయేలా ఆయన విగ్రహాన్ని కరీంనగర్లో ఏర్పాటు చేయాలని అధికారులకు,ప్రజా ప్రతినిధులకు ఆయన ఈ సందర్భంగావిజ్ఞప్తి చేశారు.



## పాడి పరిశ్రమపై ప్రత్యేక దృష్టి

**ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ**

తిమ్మాపూర్,అక్టోబర్ 15(వాయిస్ టుడే): రైతులకు వ్యవసాయంతోపాటు అదనపు ఆదాయం సమకూర్చే పాడిపరిశ్రమపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమ ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ రైతులకు ఆదాయ మార్గమైన పాడిపరిశ్రమను ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు.వ్యవసాయానికి ప్రాధాన్యం ఇచ్చినట్టుగానే పాడిపరిశ్రమకు కూడా ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదన్నారు. పాడిపరిశ్రమ అభివృద్ధి చెందాలంటే పశువులు ఆరోగ్యవంతంగా ఉండాలన్నారు. అందుకే పశువులకు మంచి మేతతోపాటు దాణా అందించాలన్నారు. ముఖ్యంగా అనారోగ్యాల బారినపడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.వ్యాధులు సోకకుండా అప్రమత్తంగా ఉండాలని, వ్యాధులు సోకినప్పుడు వెంటనే పశువైద్య కేంద్రాలకు తీసుకు వెళ్లాలని ఆయన సూచించారు. పశువులకు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేయించాలన్నారు. పాలిచ్చే గేదెలకు,ఆవులకు గాలికుంటు వ్యాధి సోకినట్లయితే తక్కువ మోదులో పాలిస్తాయన్నారు. వ్యాధుల బారినపడిన పశువులకు చికత్స చేయించే విషయంలో చాలా మంది రైతులకు సరైన అవగాహన లేదని, అందుకే కొంత మంది రైతులు పశువులకు మందులు వేయించడానికి ముందుకు రావడం లేదని ఎమ్మెల్యే పేర్కొన్నారు.గాలికుంటు వ్యాధి నివారణపై ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నదని,అందులో భాగంగానే విడతల వారీగా గాలికుంటు వ్యాధి నివారణ వారోత్సవాలు నిర్వహిస్తున్నదని ఆయన చెప్పారు.ఈ వారోత్సవాలను రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో పశుసంవర్థకశాఖ సహాయసంచాలకుడు,పశువైద్యాధికారులు,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, పార్టీ నాయకులు కొత్త తిరుపతిరెడ్డి, గోగూరి నర్సింహారెడ్డి, బుధారపు శ్రీనివాస్, చిరంజీవి, వరాల అనిల్,ఎస్.కొండల్ రావు,చింతల లక్ష్మారెడ్డి,టి.శ్రీనివాస్ పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరూ సిపిఆర్‌పై అవగాహన ఉండాలి

**గుండెపోటు సమయంలో గోల్డెన్ సెకండ్లు వృథా చేయొద్దు**

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్, అక్టోబర్15 (వాయిస్ టుడే): గుండెపోటు సమయంలో అవలంబించవలసిన సిపిఆర్ (కార్డియో పల్మనరీ రెసిసికేషన్) పద్ధతిపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.ఈనెల 13 నుండి 17 వరకు సిపిఆర్ అవగాహన వారోత్సవాల సందర్భంగా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో వైద్య సిబ్బందికి సిపిఆర్ పై శిక్షణ నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గుండెపోటు సంభవించిన సమయంలో మొదటి కొన్ని గోల్డెన్ సెకండ్లు వృథా చేయొద్దని అన్నారు.ఈ సమయంలో సిపిఆర్ చేసినట్లయితే ప్రాణాన్ని రక్షించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు.ఈ మధ్యకాలంలో వయసుతో నిమిత్తం లేకుండా గుండెపోటు సంభవిస్తుందని,అందువల్ల ప్రతి ఇంట్లోనూ కుటుంబ సభ్యులకు కూడా సిపిఆర్ పై అవగాహన ఎంతో అవసరమని అన్నారు. ప్రతి వ్యక్తికి సరైన పద్ధతిలో సిపిఆర్ విధానం తెలియాలని అన్నారు.ఈ సందర్భంగా సిపిఆర్ సమయంలో చేయవలసిన,చేయకూడని పనులను గురించివైద్యులు డెమో ద్వారా సిబ్బందికి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ ప్రభుత్వ మెడికల్ కళాశాల అడిషనల్ డీఎంఈ తక్యుద్దీన్ ఖాన్,జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, సూపరింటెండెంట్ వీరారెడ్డి, ఆర్ఎంవోనవీన, ప్రోగ్రామ్ ఆఫీసర్ సనా,డాక్టర్ నరేష్ పాల్గొన్నారు.

## అధ్వాన్నంగా కరీంనగర్ జగిత్యాల బైపాస్ రోడ్డు

**నరకం అనుభవిస్తున్న వాహనదారులు**



కరీంనగర్,అక్టోబర్ 15(వాయిస్ టుడే): కరీంనగర్ పట్టణము చుట్టూ నిర్మించిన ఔటర్ బైపాస్ రోడ్డు నాణ్యత లోపాలతో నిర్మించడం వల్ల కొద్ది పాటి వర్షాలకే గుంతలు ఏర్పడి వాహనదారులకు చాలా ఇబ్బందులు కలుగుతున్నాయి. నిత్యం వేల సంఖ్యలో వాహనాలు నడిచే బైపాస్ రోడ్లు గుంతల మయం అయినా అధికారులు కానీ, ప్రజాప్రతినిధులు కానీ తగు చర్యలు తీసుకోకుండా చోద్యం చూస్తున్నారని వాహన దారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేయాలని వాహన దారులు కోరుతున్నారు.



## సీఎంఆర్ఎఫ్‌తో నిరుపేదలకు ఊరట

**112 మందికి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ**

మానకొండుర్,అక్టోబర్ 15(వాయిస్ టుడే): వైద్యపరంగా నిరుపేదలను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సహాయం అందించి ఆదుకుంటున్నామని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మానకొండూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఆయన 112 మందికి 26,86,500 రూపాయలు విలువ చేసే చెక్కులను ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు 20 విడుతల్లో సీఎంఆర్ఎఫ్ కింద 4,43,38,000 రూపాయలు మంజూరు కాగా, వాటిని చెక్కుల రూపేణా లబ్ధిదారులకు అందించామన్నారు. గతంలో మాదిరిగా సీఎంఆర్ఎఫ్ సహాయల కోసం ఎదురు చూడాల్సిన పని లేకుండా వెంటవెంటనే చెక్కులు పంపిణీ చేస్తున్నామన్నారు.వైద్యం కోసం ఖర్చుపెట్టిన మొత్తంలో కొంత మేరకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి ఆదుకుంటున్నదని చెప్పారు.ప్రజలు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మానకొండూర్ తహసీల్దార్ విజయ్ కుమార్, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మత్రి ఓదెలు యాదవ్,పార్టీ నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్,ఆర్.తిరుమల్ రెడ్డి, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, బండి మల్లేశం, రామిడి తిరుపతి,వేగోళం శ్రీనివాస్, సహదేవ్, అంజయ్య,గొల్లెన కొమురయ్య, కనుకం కుమార్, తాళ్లపల్లి నరేష్, మడుపు ప్రేమ్ కుమార్, వాల అంజుత్ రావు,రామిడి శ్రీనివాస్ రెడ్డి, కనకం అశోక్, కోంర్ర సురేష్,నాగిశెట్టి రాజయ్య, తోట శ్రీనివాస్, బుర్ర శ్రీధర్, సాయిరి దేవయ్య, బోళ్ల మురళీధర్, తమ్మిశెట్టి రాజేశ్,దుడ్డెల కుమార్, తాళ్లపల్లి కుమార్ పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ**



మానకొండుర్,అక్టోబర్ 15(వాయిస్ టుడే): దళారుల బారినపడి మోసపోకుండా ఉండేందుకు ప్రభుత్వపరంగా ఏర్పాటు చేస్తున్న వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.మానకొండూర్ మండలం దేవంపల్లి, కెల్లేడు,రంగపేట, పచ్చునూర్,లక్ష్మీపూర్ గ్రామాల్లో ఐకేపీ, సింగిల్ విండోల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్య కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించి ప్రభుత్వం కల్పించిన మద్దతు ధరను పొందాలని కోరారు.రైతులకు మేలు చేయాలనే ఉద్దేశంతోనే మద్దతు ధరను పెంచిందన్నారు.రైతులు వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకుతరలించేటప్పుడు నాణ్యత ప్రమాణాలను పాటించాలని, దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. ఈ కార్యక్రమాల్లో మానకొండూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మత్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, డైరెక్టర్లు సహదేవ్,రామిడి శ్రీనివాస్ రెడ్డి,సాయిరి దేవయ్య,దాసరి శ్రీనివాస్,టేకుమల్ల అంజయ్య, చలిగంటి ఓదెలు,రావుల రవి, తాళ్లపల్లి సంపత్ గౌడ్,ద్యావ శ్రీనివాస్ రెడ్డి,వాల అంజుత్ రావు,బండి మల్లేశం,రామిడి తిరిపతి,నాగిశెట్టి రాజయ్య,తోట శ్రీనివాస్,బోళ్ల మురళీధర్,కనకం కుమార్,కనకం అశోక్,కోంర్ర సురేశ్,మడుపు ప్రేమ్ కుమార్,తాళ్లపల్లి నరేష్,దుడ్డెల కుమార్,తాళ్లపల్లి కుమార్ పాల్గొన్నారు.



## పశు సంవర్ధక శాఖ టీకా కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వాయిస్ టుడే, రాజన్న సిరిసిల్ల జిల్లాబీ అక్టోబర్ 15: రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం పల్లి మక్త లో బుధవారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ఎం, హరిత కలిసి పశుసంవర్ధక శాఖ నిర్వహించిన జాతీయ ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకా కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ పాడి పరిశ్రమ అభివృద్ధి కి రైతులు ప్రధాన్యం ఇవ్వాలని, ఆధునిక పద్ధతుల ద్వారా పశు సంరక్షణలో ఆర్థికంగా ఎదగవచ్చునని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పాడి పరిశ్రమను సబ్సిడీ మీద పశువులను ప్రోత్సహించి, ఉత్సాహంగా ముందుకు వచ్చిన రైతులకు సబ్సిడీ మీద పశువులను అందజేస్తామని, తెలియజేశారు, కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం హరిత, పశువర్ధక శాఖ అధికారులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బండ నరసయ్య, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## సేవాతరుణి ఆధ్వర్యంలో పుస్తకాలపంపిణీ

తొర్రూరు, అక్టోబర్ 15 వాయిస్ టుడే : లయన్ క్లబ్ ఆఫ్ తొర్రూరు సేవా తరుణి అధ్యక్షురాలు లయన్ తుమ్మూరు శ్రీదేవి రెడ్డి ఆధ్వర్యంలో తొర్రూరు డివిజన్ కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఉపాధ్యాయురాలు లయన్స్ క్లబ్ సభ్యురాలు రేణుక రెడ్డి కోరిక మేరకు విద్యార్థిని,విద్యార్థులకు బుధవారం 22 ఎన్ఎంఎంఎస్ పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం యాక స్వామి మాట్లాడుతూ ఈ బుక్స్ పిల్లలకు చాలా ఉపయోగకరమని, ఆ బుక్స్ ని పూర్తిగా చదవడం వల్ల ప్రభుత్వ కళాశాలలో సీటు సంపాదించుకోవచ్చని,ప్లస్ టు వరకు పూర్తి విద్యను అభ్యసించే అవకాశం, మరియు ప్రతి సంవత్సరం 12 వేల రూపాయలను విద్యార్థికి ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు.పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేసిన సేవా తరుణి సభ్యులను ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంఎంఎస్ ఇంచార్జ్ టి.కుమారస్వామి, క్లబ్ సెక్రటరీ లయన్ కూన పద్మావతి, లయన్ రేణుకా రెడ్డి,లయన్ ఉమా రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పలు వార్డుల అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు



రాజన్న సిరిసిల్ల జిల్లా, అక్టోబర్ 15: రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం రాజీవ్ నగర్ లో మైసమ్మ గుడి నుంచి షేక్ కైసర్ ఇంటి పక్కన పెద్ద మోరి వరకు నూతన డ్రైనేజీ నిర్మాణంలో భాగంగా కొబ్బరికాయ కొట్టి పారంభించడం జరిగింది. ఇట్టి నూతన డ్రైనేజీ నిర్మానికి 24వార్డు ఇంచార్జ్ అకేని సతీష్ చొరవతో నిధులు మంజూరు, చేసినందుకు, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే, ఆది శ్రీనివాస్, సిరిసిల్ల ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి, సంగీతం శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్ , %జుశ% యువజన కాంగ్రెస్ సిరిసిల్ల అసెంబ్లీ సెక్రటరీ 24 వార్డు ఇంచార్జ్ అకేని సతీష్ కు వార్డు ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



## రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఇళ్లలోకి చొరబడి కోతుల దాడులు

**సంబంధిత అధికారులకు తెలియజేసిన పట్టించుకోవడం లేదు, యువకుల ఆవేదన,**

**చిన్న పిల్లలపై దాడులు, ఉదయం వాకింగ్ వెళ్లాలంటే భయపడుతున్న స్థానికులు**

వాయిస్ టుడే, రాజన్న సిరిసిల్ల జిల్లాబీ అక్టోబర్ 15: రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని సంజీవయ్య నగర్, శివ నగర్, గణేశ్ నగర్, బీవై,నగర్, పద్మ నగర్ ప్రాంతాల్లో కోతుల బెడద తీవ్రంగా ఉంది. కోతులు ఇళ్లలోకి చొరబడి ఆహార పదార్థాలు, పండ్లు, దుస్తులు, చెప్పులను ఎత్తుకెళ్తున్నాయి. ప్రజలు కోతుల దాడులతో భయాందోళనలో ఉన్నారు.కొంత మంది కుటుంబాలు కోతుల దాడులను తట్టుకోలేక ఇంటి ప్రధాన ద్వారాలను ఎప్పుడూ మూసివేసి ఉంచుతున్నారు, జాలీలు ఏర్పాటు చేస్తున్నారు. కొన్ని వార్డులలో స్వచ్ఛందంగా కొంతమంది కోతులకు డబ్బులు చెల్లించి వాటిని పట్టిస్తుండటం ద్వారా కొంత కాలం కోతుల బెడద తగ్గింది. అయితే, కోతుల సంఖ్య రోజురోజుకు పెరుగుతోందని, ఈ సమస్యపై అధికారులు సరైన దృష్టిపెట్టాలని స్థానికులు అవసరంగా భావిస్తున్నారు.కోతుల దాడుల్లో వృద్ధులు, పిల్లలు ఇంకా ఎక్కువ భయపడి గాయపడిన ఘటనలు కూడా ఉన్నాయి. కొంతమంది వృద్ధులు కోతుల దాడుల్లో తీవ్రంగా గాయపడుతున్న అంశాలు కూడా వార్తల ద్వారా తెలుస్తున్నాయి. ప్రజలు ఈ కోతుల నుండి రక్షణ కోసం చర్యలు వేచి చూస్తున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో కోతులు ఇళ్లలోకి చొరబడి దాడులు చేస్తున్నాయి,ఉదయం వేళ కొత్తచెరువు సమీపంలో వాకింగ్ వెళ్లే వారిపై కోతులు దాడులు చేస్తున్నాయి, ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్, అడవి శాఖ అధికారులు, సంబంధిత అధికారులు, జిల్లా కలెక్టర్ ప్రత్యేక చర్యలు తీసుకోవాలని స్థానిక మహిళలు, యువకులు, కోరుతున్నారు.



## రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుని ఎన్నిక కోసం దరఖాస్తు స్వీకరణ

**17వ తేదీన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుని ఎన్నుకోవడం జరుగుతుంది**

వాయిస్ టుడే, రాజన్న సిరిసిల్ల జిల్లాబీ అక్టోబర్ 15: కాంగ్రెస్ పార్టీ పునర్నిర్మాణంలో భాగంగా ఏఐసీసీ పిలుపు మేరకు సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా నూతన జిల్లా అధ్యక్ష నియామకం కొరకు రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కర్ణాటక శాసనసభ్యులు, మన్నె శ్రీనివాస్,రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి ల మీడియా సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుని నియామక%శీ% కోసం దరఖాస్తులు స్వీకరించడం జరిగింది, అలాగే 17వ తేదీన, కాంగ్రెస్ జిల్లా నాయకులు, మండల నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, అందరితో చర్చించి కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుని నియమిస్తాము. అని అన్నారు. కార్యక్రమంలో చొప్పదండి ప్రకాష్, సంగీతం శ్రీనివాస్, సుర దేవరాజు, ఆకునూరి బాలరాజు, రెడ్డి మల్ల భాను, సతీష్, రాము, యాదగిరి, మల్లేశం, స్థానిక కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రజాసేవయే భాగంగా ఆర్జిఎన్ హ్యూమన్ రైట్స్ అండ్ యాంటీ కరప్షన్ జిల్లా అధ్యక్షులు పోచవేని ఎల్లయ్య యాదవ్

వాయిస్ టుడే, రాజన్న సిరిసిల్ల జిల్లాబీ అక్టోబర్ 15: రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఆర్జిఎన్ హ్యూమన్ రైట్స్ అండ్ యాంటీ కరప్షన్ అసోసియేషన్ నేషనల్ చైర్మన్ దేవానంద నాయుడు %ఒ% నేషనల్ సెక్రటరీ భూక్యా శ్రీనివాస్ ఆదేశాల మేరకు నేషనల్ వెల్ఫేర్ సెక్రెటరీ ఆకుల చందు రాజన్న సిరిసిల్ల సందర్శించి పలు సేవ కార్యక్రమాలపై అవగాహన కల్పించి మానవ హక్కుల విధివిధానాల గురించి తెలిపి కార్యక్రమాల్లో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ని సందర్శించి సూపరిన్టెంట్ డాక్టర్ ప్రవీణ్ కుమార్ గారిని కలిసి ఆసుపత్రి యొక్క పనితీరును వివరాలు తెలుసుకొని, ఆస్పత్రిలోని పేషెంట్లను సందర్శించి వారికి బాగోగులు తెలుసుకొని పండ్లు పంచడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎల్లయ్య యాదవ్, ఉపాధ్యక్షులు గొల్లపల్లి మహిపాల్, జిల్లా ఇన్చార్జ్ పంజా బాలరాజు,డిప్యూటీ వైస్ ప్రెసిడెంట్ గొల్లపల్లి దావీద్, మండల అధ్యక్షులు తిరుపతి మల్లేశం, పెద్ది శ్రీను జింక శరత్ కుమార్, రాము, తదితరులు పాల్గొన్నారు.





# దళిత ఐపీఎస్ అధికారి పురాణ్ కుమార్ మరణం బాధను కలిగించింది: మంత్రి పొన్నం ప్రభాకర్

**వారం రోజులుగా భర్త శవంతో పోరాటం చేస్తున్న ఐఏఎస్ అధికారి పట్టించుకోని కేంద్ర ప్రభుత్వం**

**మరణ వాంగ్మూలం కంటి తుడుపుగా చర్యలు**

హుస్నాబాద్ (వాయిస్ టుడే ప్రతినిధి) అక్టోబర్ 16 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ఈరోజు మంత్రి పొన్న ప్రభాకర్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దేశంలో ఐఏఎస్ ఐపీఎస్ లకు రక్షణ లేకుండా పోయిందని గత వారం రోజుల క్రిందట మరణించిన ఐపీఎస్ అధికారి తెలంగాణకు చెందిన హైదరాబాద్ ప్రాంత వాస్తవ్యుడైన పురాన్ కుమార్ అధికారుల వేధింపులు తట్టుకోలేక తుపాకీతోకాల్చుకొని ఆత్మహత్య చేసుకున్నాడని కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేసిన కూడా తన భార్య పంజాబ్ క్యాడర్ కు చెందిన ఐఏఎస్ అధికారి ఎంత మొరపెట్టుకున్నా కేంద్ర ప్రభుత్వం స్పందించడం లేదని తెలిపారు ప్రభుత్వం కంటి తుడుపు చర్యగా కేవలం డీజీపీని తప్పించి చేతులు దులుపుకుందని తెలిపారు అయితే తన భార్య వారం రోజులుగా శవాన్ని దహన సంస్కారాలు చేయకుండా మార్చిలో ఉంచి పోరాటం చేస్తుందని తెలిపారు అయితే న్యాయం చేసే వరకు తన భర్త దాన సంస్కారాలు చేయబోనని భీష్మించి కూర్చుంది అయితే కేంద్ర ప్రభుత్వం ఐఏఎస్ ఐపీఎస్ అధికారులను డి ఓ పి టి నేతృత్వంలో నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం దురదృష్టకరమని తెలియజేశారు మృతుడి డయింగ్ డిక్లరేషన్ ఉన్న కూడా స్పందించడం లేదని అంతేకాకుండాహైదరాబాద్ ఇన్చార్జిగా తీవ్రంగా ఖండిస్తున్నానని తెలియజేశారు గత రెండు రోజుల కింద ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క పరామర్శించారని తెలియజేశారు.

**"హుస్నాబాద్ పట్టణంలో నియోజకవర్గ కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం**

**ముఖ్య అతిథిగా ఏఐసిసి ఇంచార్జ్ జ్యోతి రాథోలే మంత్రి పొన్నం ప్రభాకర్ "**

హుస్నాబాద్ పట్టణంలోని తిరుమల గార్డెన్ లో నియోజకవర్గస్థాయి కాంగ్రెస్ కార్యకర్తలు సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మంత్రి పొన్నం ప్రభాకర్ మరియు జ్యోతి రాథోలే ఇంచార్జ్ హాజరై కాంగ్రెస్ కార్యకర్తలకు దిశా నిర్దేశించేశారు రాబోయే ఎన్నికల్లో అనుసరించిన విధానాలపై మరియు ఓటు చోరీ ఎన్నికల ఫలితాలు మీద దేశవ్యాప్తంగా ఎవరి ఓట్లు వారే రక్షించుకోవాలని రాష్ట్రాలలో బిజెపి కుట్రలు చేస్తుందని ఓట్లు చోరీ అవుతున్నాయని మన ఓటు మనమే రక్షించుకోవాలని తెలిపారు అంతేకాకుండా టిఆర్ఎస్ బిజెపి జూబ్లీహిల్స్ ఎలక్షన్లో ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నారని 10 సంవత్సరాలు నిర్లక్ష్యానికి గురైందని రాజకీయ సానుభూతి సోదరి మహిళ నిలబెట్టి కేటీఆర్ హరీష్ రావు ఏడుపు ద్వారా ఓట్లు పొందాలని చూస్తున్నారని తెలియజేశాను కచ్చితంగా జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని గంటపదంగా తెలియజేశారు అంతేకాకుండా దేశంలో జై బాబు జై భీమ్ జై సంవిధాన్ అనే విధానం ద్వారా ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవాలని తెలియజేసారు.

**"జిల్లెల గడ్డ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను సందర్శించిన మంత్రి పొన్నం ప్రభాకర్**

అనుమానస్పద మృతి చెందిన వివేక్ మృతి గల కారణాలను తెలుసుకున్న మంత్రి "

జిల్లెల గడ్డలోని సాంఘిక సంక్షేమగులో పాఠశాలలో ఈ నెల 7వ తేదీన మరణించిన సానాదుల వివేక్ 8వ తరగతి బాలుడు మరణం బాధాకరమని మృతిఏ విధంగా జరిగింది అని వివరాలు అడిగి తెలుసుకున్నారు మృతి చెందినబాలునికి ప్రభుత్వం తరపున న్యాయం జరిగేలా చూస్తానని తెలియజేశారు పాఠశాల సిబ్బందికి పిల్లలను జాగ్రత్తగా పరిశీలించాలని వారిపై శ్రద్ధ కనబరచాలని తెలిపారు పాఠశాలలో ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని పరిష్కారం చేస్తానని తెలిపారు మృతి చెందిన ప్రాంతాన్ని పరిశీలించి విద్యార్థులు మాట్లాడారు పోలీసుల విచారణ అనంతరం విషయాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంజిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కెడం లింగమూర్తి కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొమ్మ శ్రీరామ్ చక్రవర్తిసింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి మరియు మార్కెట్ డైరెక్టర్లు కాంగ్రెస్ సీనియర్ నాయకులు బూరుగు కృష్ణస్వామి మాజీ కౌన్సిలర్లు వల్లపు రాజు పున్న లావణ్య సది రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నాయిని రజిత మరియు వార్డు ఇన్చార్జిలు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## విచారణ నిష్పక్షపాతంగా జరగాలి మృతుడి కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం కేటాయించాలి

**మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవ తీసుకొని మృతుడి కుటుంబాన్ని ఆదుకోవాలి**

**బిజెపి మండల అధ్యక్షుడు భూక్య సంపత్ నాయక్**



వాయిస్ టుడే ప్రతినిధి అక్టోబర్ 16 హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండల శివారులోని జిల్లెల గడ్డ గ్రామంలో ఈనెల 7న అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సానాదుల వివేక్ మృతికి సంబంధించి ఈరోజు హుస్నాబాద్ మండల బిజెపి నాయకులు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను సందర్శించి ప్రమాద పరిస్థితిపై ప్రిన్సిపాల్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు ప్రమాదం ఎలా జరిగింది అని అడిగి మృతి చెందిన వివేక్ కుటుంబానికి న్యాయం చేస్తున్నారా లేదా అని ప్రిన్సిపల్ను ప్రశ్నించారు అయితే బిజెపి మండల అధ్యక్షుడు భూక్య సంపత్ నాయక్ మాట్లాడుతూ మరణించిన వివేక్ మృతిపై విచారణ కమిటీ తొందరగా చర్యలు చేపట్టాలని దోషులు ఎవరు నిర్ధారించుకొని విచారణ వేగవంతం చేయాలని కోరారు అంతేకాకుండా మృతి చెందిన వివేక్ కుటుంబానికి 50 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా మరియు ప్రభుత్వ ఉద్యోగం కేటాయించాలని కోరారు అంతేకాకుండా ప్రిన్సిపాల్ ను ఉపాధ్యాయులను బాధ్యతతో పని చేయాలని మరియు పిల్లలను తమ పిల్లల వలె చూసుకొని వారి మంచి చెడులను ఎప్పటికప్పుడు పరిశీలించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మండల బిజెపి అధ్యక్షుడు భూక్య సంపత్ నాయక్ మాజీ బీజేపీ మండల అధ్యక్షుడు వెల్దండ రాజేంద్రప్రసాద్ గిరిజన మోర్చా మాజీ జిల్లా అధ్యక్షుడు నునావత్ మోహన్ నాయక్ మాజీ ఎంపీటీసీ కుంట మల్లయ్య పూజారి కృష్ణయ్య శ్రీనివాస్ బొల్లి సుధాకర్ గుజ్జల బాలరాజు పుట్ట కొమురయ్య నేరుగు రవీందర్ వంగ శ్రీనివాస్ రెడ్డి రాముల నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# యువత నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలి

**కెయు ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ నారాయణ**



తొర్రూరు, అక్టోబర్ 15 వాయిస్ టుడే : యువత నాయకత్వ లక్షణాలను పెంపొందించుకొని దేశ పురోగతిలో కీలకపాత్ర పోషించాలని కాకతీయ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈసం నారాయణ అన్నారు.తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలోని దుబ్బ తండాలో మహబూబాబాద్ తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మునుకుంట్ల యాదలక్ష్మీ ఆధ్వర్యంలో 5వ రోజు ప్రత్యేక శిబిరంలో భాగంగా బుధవారం శారీరక వ్యాయామ, యోగ కార్యక్రమాలను నెల్లికుదురు కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసరెడ్డి సహకారంతో నిర్వహించారు. అనంతరం ప్రత్యేక శిబిరాన్ని కేయు ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ నారాయణ సందర్శించి మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో యువత చదువుతోపాటు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకొని దేశ పురోగతిలో కీలక పాత్ర వహించాలని అన్నారు.ప్రపంచంలో అత్యధిక యువత కలిగిన ఏకైక దేశం భారతదేశం అని కావున భారతదేశం ఇతర దేశాలతో పోటీ పడడానికి యువత నాయకత్వ లక్షణాలను అందిపుచ్చుకోవాలని వాలంటీర్లకు సూచించారు. మత్తు పదార్థాలు,మొబైల్ ఫోన్ వాడకం వల్ల యువత నిర్వీర్యం అవుతుందని,కావున యువత చెడు మార్గాలను విడిచి సద్గుణాలను పెంపొందించుకోవాలని తెలిపారు. దేశ భవిష్యత్తు యువతపైనే ఆధారపడి ఉందని కావున యువత అన్ని రంగాలలో ముందున్నప్పుడే మన దేశం అభివృద్ధి మార్గంలో పయనిస్తుందని వాలంటీర్లకు సూచించారు. అనంతరం అడ్వకేట్ అశోక్ సహకారంతో వాలంటీర్లకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ ప్రతి పౌరుడు తన హక్కులు, బాధ్యతలు, చట్టపరమైన పరిజ్ఞానం కలిగి ఉండడం ద్వారా మాత్రమే సమాజంలో సమానత్వం, న్యాయం నెలకొంటుందని,రాజ్యాంగం మనందరికీ రక్షణగా నిలుస్తుందని తెలిపారు. విద్యార్థులు చట్టాలను తెలుసుకొని వాటిని పాటించడం ద్వారా భవిష్యత్తులో చట్టబద్ధమైన పౌరులుగా ఎదుగుతారని అన్నారు. అలాగే మహిళల హక్కులు, బాలల సంరక్షణ చట్టాలు, సైబర్ నేరాల నివారణ, వినియోగదారుల హక్కులు వంటి అంశాలపై కూడా వివరంగా చర్చించారు. చట్టాల గురించి అవగాహన కలిగితే మోసపోవడం, అన్యాయం జరగడం వంటి పరిస్థితులను నివారించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్ఎస్ఎస్ కన్వీనర్ మర్సకట్ల అనిల్ కుమార్,మై భారత్ వరంగల్ కన్వీనర్ చింతల అన్వేష్,ఆఫీస్ సిబ్బంది సతీష్, సమత డిగ్రీ కాలేజ్ ప్రోగ్రామ్ ఆఫీసర్ తండా హరీష్,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఝాన్సీ, త్రిష, నవ్య, సాగరిక, స్రవంతి, స్పందన, దివ్య, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 18న జరిగే తెలంగాణ బంద్‌ను విజయవంతం చేయండి

## రాష్ట్ర బీసీ ఐక్యవేదిక పిలుపు

వాయిస్ టుడే ప్రతినిధి అక్టోబర్ 16 హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ఈరోజు విశ్రాంత ఉద్యోగుల భవనంలో బీసీ రిజర్వేషన్ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ధోరణిలో భాగంగా తేది 15.10.2025 బుధవారం రోజున హుస్నాబాద్ పట్టణం లోని "విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనం "లో బీసీ ఐక్య వేదిక సమావేశం జరిగింది. ఈ సమావేశం లో బీసీ లకు స్థానిక సంస్థలలో, విద్యా, ఉద్యోగాలలో 42%రిజర్వేషన్ సాధించుటకు చేపట్టబోయే ఉద్యమాలపై చర్చ జరిగింది. రాష్ట్రము లో బీసీ జేఏసీ, బీసీ రిజర్వేషన్ల సాధన సమితి ల ఆధ్వర్యంలో జరిగే ఉద్యమాలను విజయవంతం చేయాలని సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈ సమావేశం లో 50 మంది కి పైగా పాల్గొన్నారు. కాంగ్రెస్, సిపిఐ, బీజేపీ, బిఎస్ పి, బీసీ కుల సంఘాలు, జేఏసీ, విద్యార్థి సంఘాలు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా బీసీ ఐక్యవేదిక హుస్నాబాద్ కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది. బీసీ ఐక్య వేదిక కోఆర్డినేటర్ గా మేకల వీరన్న యాదవ్ ను ఎన్నుకున్నారు.

ఈ సమావేశం మహాత్మా జ్యోతి భా పులే, సావిత్రి భాయి పులే,సాహుమహారాజు, అంబేద్కర్, పెరియార్, బీపీ మండల్, రామ్ మనోహర్ లోహియా సామాజిక విప్లవ కారుల త్యాగాలను గుర్తుచేసుకుంది. వారి ఆలోచన విధానం లో ముందుకు నడవాలని,బీసీ కులాలు ఒకే తాటిపైకి వచ్చి బీసీ జేఏసీ ఇచ్చిన తెలంగాణ బంద్ ను విజయవంతం చేయాలని ఐక్యవేదిక పిలుపు నిచ్చింది. ఈ బంద్ కు ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలు, చిరు వ్యాపారులు, వాణిజ్య సంస్థలు, హొటల్స్, కిరాణా, బట్టల షాపులు, సినిమా టాకీస్ లు సహకరించి బంద్ ను విజయవంతం చేయాలని బీసీ ఐక్య వేదిక కోఆర్డినేటర్ మేకల వీరన్న యాదవ్ పిలుపు నిచ్చారు.




ఈ సమావేశం లో బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు చిత్తారి రవీందర్, మాజీ సర్పంచ్ కోహెడ కొమురయ్య, అక్కన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంగపల్లి ఐలయ్య , బి ఎస్ పి హుస్నాబాద్ నియోజకవర్గం ఇంచార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్, కాంగ్రెస్ నాయకురాలు మాజీ కౌన్సిలర్లు చిత్తారి పద్మ , వల్లపు రాజు , దండి లక్ష్మి ,బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి, కాంగ్రెస్ నాయకులు మార్క అనిల్ గౌడ్,ఓయూ జేఏసీ వైస్ ఛైర్మన్, కాంగ్రెస్ నాయకులు గంపల శ్రీనివాస్, హుస్నాబాద్ గీతా పారిశ్రామిక సహకార సంఘం ( సొసైటీ )అధ్యక్షులు పూదరి వరప్రసాద్ గౌడ్ , కాంగ్రెస్ నాయకులు పున్న సది, కోడం ప్రభాకర్, హాసన్, కోమటి సత్యనారాయణ, పోతారం ( ఎస్ ) మాజీ ఎంపిటిసి బొమ్మగాని హరిబాబు గౌడ్, సంకల్ప స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు వలస సుభాష్ చంద్ర బోస్, బీజేపీ పార్టీ హుస్నాబాద్ టౌన్ మాజీ అధ్యక్షులు దొడ్డి శ్రీనివాస్, సిపిఐ నాయకులు గడిపే మల్లేష్, బి ఆర్ ఎస్ నాయకులు ఇంద్రాల సారయ్య, బూర వెంకన్న గౌడ్,బైకని వెంకటేష్ యాదవ్, జేఏసీ నాయకులు ఇల్లందుల లక్ష్మణ్ గౌడ్, నాంపల్లి సమ్మయ్య,మెతుకు కొమురయ్య,యాదవ సంఘం నాయకులు, గొర్ల లింగయ్య, గొర్ల వెంకన్న, మేదరి సంఘం నాయకులు శ్రీనివాస్, రజక సంఘం నాయకులు పున్న సారయ్య, గౌడ సంఘం నాయకులు పూదరి రవీందర్ గౌడ్, తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్ , స్వర్ణకారుల సంఘం నాయకులు భూశంకరచారి, శా లివాహన సంఘం నాయకులు మొండయ్య,భీమయ్య, ముదిరాజ్ సంఘం నాయకులు కేశవేణి రమేష్, కాషబోయిన రవి, నాయీ బ్రాహ్మణ సంఘం నాయకురాలు పెట్టుగడి సాయి లక్ష్మి, ఏ ఐ వై ఫ్ నాయకులు జనగామ రాజకుమార్, పోలోజు రాజేష్, బీజేపీ నాయకులు వరయోగుల అనంత స్వామి, వెల్దండి సంతోష్, పిన్నోజు సంజీవ్, గొర్ల రాజ కొమురయ్య, పూదరి రామస్వామి గౌడ్, తాళ్లపల్లి లక్ష్మణ్, మల్లేశం, బొమ్మ శ్రీశైలం, కనకయ్య, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.



## గంజాయిపై జిల్లాలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి

### ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాల మహానాడు అధ్యక్షులు కొంపెల్లి విజయ్ కుమార్

వాయిస్ టుడే, రాజన్న సిరిసిల్ల జిల్లాబీ అక్టోబర్ 15: రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో యువకులు గంజాయి బారిన పడకుండా చేయడానికి ప్రభుత్వ, పోలీసులతో పాటు యువత ను పర్యవేక్షించడం, అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం,చేపట్టడం ముఖ్యంగా అవసరం,ప్రభుత్వ నూతనగా ఏర్పాటు చేసిన యువతకు వ్యతిరేక వృత్తి మార్గాలు, విద్య, ఉద్యోగ అవకాశాల ద్వారా గంజాయి వంటి మాదకాలు సమగ్ర నివారణ చేయడం.స్థానిక పోలీసు శాఖ ద్వారా ట్రాఫిక్, పబ్లిక్ ప్రదేశాల్లో గంజాయి అమ్మకాలపై కఠిన చర్యలు తీసుకోవాలి.స్కూల్స్, కాలేజీలలో మాదక పదార్థాల దుష్ప్రభావాలపై అవగాహన తరగతులు, వార్షిక క్యాంపెయిన్లు చేసుకోవడం.సంస్థలు, సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా యువతను సృజనాత్మక, క్రీడా, సామాజిక సేవలలో పాల్గొనడం ద్వారా మరింత ఆకర్షించడం.సామాజిక భాగస్వామ్యం కుటుంబ, సహచరులు, మిత్ర సరిహద్దులో యువతకు సరైన మద్దతు ఇచ్చి మాదకాలు బారిన పడకుండా చేయడం.సామాజిక మాధ్యమాల్లో, కమ్యూనిటీ అవగాహన కార్యక్రమా లు నిర్వహించాలి.రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఇప్పటికే ఈ దిశగా పోలీస్, సాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు, కానీ యువత మారడం లేదు. గంజాయి అమ్మక స్థలాలను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాల మహానాడు అధ్యక్షులు కొంపెల్లి విజయ్ కుమార్, భాను, రమేష్, శేఖర్, ప్రవీణ్, అనిల్ అన్నారు.



## హుస్నాబాద్ పట్టణంలో అడిషనల్ కలెక్టర్ గరీమ అగర్వాల్ పర్యటన

### అభివృద్ధి పనుల పరిశీలన కంపోస్టెడ్ షెడ్ల పై సూచనలు సలహాలు

వాయిస్ టుడే ప్రతినిధి అక్టోబర్ 16 హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో హుస్నాబాద్ పట్టణంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ మరియు హుస్నాబాద్ మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్ శ్రీమతి గరిమ అగ్రవాల్ DRCC, కంపోస్ట్ షెడ్ లను పర్యవేక్షించడం జరిగింది. చెత్త విభజనకు సంబంధించిన వాటి పై అధికారులకు, సిబ్బందికి సూచనలు ఇవ్వడం జరిగింది. మరియు ఎల్లమ్మ చెరువు కట్ట సుందరీకరణ అభివృద్ధి పనులను కూడా పర్యవేక్షించడం జరిగింది. బెజ్జంకి స్కూల్ /హాస్టల్ ను సందర్శించి, స్కూల్ విద్యార్థులతో మాట్లాడటం జరిగింది. అడిషనల్ కలెక్టర్ గారితో పురపాలక సంఘ కమిషనర్ టి మల్లికార్జున్ అసిస్టెంట్ ఇంజనీర్ పృథ్వి రాజ్ ఉన్నారు.

## వేములవాడలో ఎస్ఆర్ఆర్ (ఇన్ కేబుల్) కేబుల్ నెట్‌వర్క్‌లో అగ్నిప్రమాదం!

### సుమారు రెండు లక్షల విలువైన ఎలక్ట్రానిక్ పరికరాలు దగ్ధం

వాయిస్ టుడేబీ రాజన్న సిరిసిల్ల జిల్లాబీ అక్టోబర్ 15: రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని స్థానిక ఎస్ఆర్ఆర్ కేబుల్(ఇన్ కేబుల్) నెట్‌వర్క్ కార్యాలయంలో బుధవారం సాయంత్రం షార్ట్ సర్క్యూట్ కారణంగా భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఒక్కసారిగా మంటలు చెలరేగి దట్టమైన పొగలు వ్యాపించాయి. షార్ట్ సర్క్యూట్ ప్రభావంతో కార్యాలయంలోని సుమారు రెండు నుంచి మూడు లక్షల రూపాయల విలువైన కంప్యూటర్లు, ఇతర కీలకమైన ఎలక్ట్రానిక్ పరికరాలు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఈ ప్రమాదంలో భారీగా ఆస్తి నష్టం జరిగింది. విషయం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది ఫైర్ ఇంజన్ సహాయంతో మంటలను ఆర్పి వేసే ప్రయత్నం చేశారు. ఈ ఘటనపై ఎస్ఆర్ఆర్ కేబుల్ నెట్‌వర్క్ మేనేజింగ్ డైరెక్టర్ కొలిపాక నరసయ్య తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదం జరిగిన తీరు, నష్టాన్ని పరిశీలించిన ఆయన.. కేబుల్ నెట్‌వర్క్ సేవలకు ఎలాంటి అంతరాయం కలగకుండా తక్షణమే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తామని ప్రకటించారు.

## బీసీలకు రాజ్యాధికారం రావాలి

### ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న



వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా అక్టోబర్ 15: పాలమూరు జిల్లా కేంద్రంలోని ఓం కన్వెన్షన్ హాల్లో బీసీ జేఏసీ సామాజిక తెలంగాణ ఇంటలెక్చువల్ ఫోరం ఆధ్వర్యంలో బీసీ కార్యకర్తల ముఖాముఖి సమావేశం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్సీ ,తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు తీన్మార్ మల్లన్న హాజరై మాట్లాడుతూ బీసీలందరూ ఏకమై రాజ్యాధికారం కొరకు కృషి చేయాలన్నారు. 42 శాతం రిజర్వేషన్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసి బీసీల సంక్షేమానికి కృషి చేయాలన్నారు. బీసీలను ఓటు బ్యాంకు గానే వాడుకునేందుకు చూస్తున్నారు తప్ప చట్టసభల్లో బీసీలకు ప్రాతినిధ్యంలో మొండి చేయి చూపిస్తున్నారన్నారు. ఇంటలెక్షన్ ఫోరంలో వక్తల ప్రశ్నలకు తీన్మార్ మల్లన్న సమాధానాలు ఇచ్చారు .విద్యా, వైద్యం ,వలసలు,ఉపాధి,జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లకు, కార్పొరేటెడ్ విద్య, వైద్యం,కల్తీ ఆహారం, మహిళా సంరక్షణ, నిరుద్యోగ యువత,బీసీ వాదం,సామాజిక న్యాయం,స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు,రిజర్వేషన్లు,బీసీల అస్తిత్వం,కుల గణన,పరిపాలన,సంచార జాతులు, ఆటో డ్రైవర్ల సమస్యలు, వివక్ష ,ఉద్యోగ,సామాజిక,ఆర్థిక,కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు,మేలుకొని కులగణ చేయాలి.తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధికారంలోకి వస్తే ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తమన్నారు.ఈ కార్యక్రమములో టిఆర్పి వర్కింగ్ ప్రెసిడెంట్ హరి శంకర్ గౌడ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జానయ్య యాదవ్,సూర్యారావు, బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ సాగర్,బెక్కం జనార్ధన్, విశ్రాంత డిఇఓ విజయ్ కుమార్, విశ్రాంత అటవీధికారి,న్యాయవాదులు, కార్మిక, కర్షక, వివిధ కుల సంఘాల నాయకులు విద్యార్థి,యువజన సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## మంచినీటి సరఫరా పరిస్థితులను మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ పరిశీలించారు

సుల్తానాబాద్, పెద్దపెల్లి జిల్లా అక్టోబర్-15 వాయిస్ టుడే: మున్సిపల్ కొళాయిల ద్వారా సరఫరా అవుతున్న మంచినీరు ను మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ పరిశీలించారు. గత వారం రోజులుగా మంచినీటి సరఫరాకు ఇబ్బందులు ఎదురు కావడంతో వాటిని అధిగమించి మానేరు వాగులో బావిని పరిశీలించిన అనంతరం బాగుపరచిన మోటార్లను బావిలోకి దింపి మున్సిపల్ పరిధిలోని ప్రజలకు మానేరు వాగు త్రాగునీరు యధావిధిగా సప్లై చేపట్టడంతో బుధవారం నల్లాల ద్వారా ఇంటింటికి సరఫరా అవుతున్న నీరును పరిశీలించారు. వాటర్ ట్యాంకులను బావి ని ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ స్వచ్ఛమైన తాగునీరు ను ప్రజలకు అందించేందుకు కృషి చేస్తున్నామని, బ్లీచింగ్ పౌడర్ కల్పిన నీరును సరఫరా చేపడుతున్నామని తెలిపారు. ఇంటికి నలభై ఐదు నిమిషాల చొప్పున త్రాగునీటిని అందించడం జరుగుతుందని, ప్రతి ఒక్కరు కొళాయి ద్వారా వచ్చే నీళ్లను పొదుపుగా వినియోగించుకోవాలని త్రాగునీరు అవసరాలకు వాడుకోవాలని సూచించారు. మంచినీటి సరఫరాలో ఇబ్బందులు ఏవైనా ఎదురవుతే సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. కమిషనర్ వెంట వాటర్ సప్లై సిబ్బందితోపాటు పలువురు పాల్గొన్నారు.




## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన ఐపీఎస్ విద్యార్థి

సుల్తానాబాద్, పెద్దపల్లి జిల్లా అక్టోబర్-15 వాయిస్ టుడే: రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థి ఎంపికయ్యాడు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఎస్ జి ఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరిగిన కరీంనగర్ ఉమ్మడి జిల్లా స్థాయి పద్నాలుగు సంవత్సరాల బాలుర కబడ్డీ పోటీలలో సుల్తానాబాద్ పట్టణంలోని స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థి ఎం అఖిల్ కుమార్ ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థి ఈనెల పదహారు నుండి పద్దెనిమిది తేదీలలో సంగారెడ్డి జిల్లాలో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీల పాల్గొంటారు.విద్యార్థి ఎంపిక పట్ల పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థిని అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో పాల్గొనడం వల్ల మానసికంగా శారీరకంగా ఆరోగ్యకరంగా దృఢంగా తయారవుతారని, రాష్ట్రస్థాయిలో రాణించి జాతీయ స్థాయికి ఎంపిక కావాలని, క్రీడలను ప్రోత్సహించడంలో ఐపీఎస్ పాఠశాల ముందుంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం, శివ, సతీష్ ,మమత పాల్గొన్నారు.

# చోరీకి పాల్పడిన వ్యక్తిని అరెస్టు చేసి ఆభరణాలను రికవరీ చేసిన పోలీసులు

### వివరాలను వెల్లడించిన భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే అక్టోబర్ 15బీ మంగళవారం న సాయంత్రం సుమారు 5 గంటల సమయంలో సుబ్బంపేట గ్రామ శివార్లలో చర్ల పోలీసులు వాహన తనిఖీలు చేస్తుండగా ఒక వ్యక్తి పోలీస్ వారిని చూసి పారిపోవుటకు ప్రయత్నించగా అతనిని వెంబడించి పట్టుకోవడం జరిగింది.విచారణ జరుపగా అతని పేరు ముత్యబోయిన ప్రేమ్చంద్ అలియాస్ బన్నీ,తండ్రి: లేటు సతీష్,వయస్సు: 21 సంవత్సరాలు, వృత్తి:వ్యవసాయం నివాసం:శివాలయం వీధి వెంకటాపురం,ములుగు జిల్లా స్వగ్రామం సురవీడు,వెంకటాపురం మండలం అని తేలింది.తన స్నేహితుడి గ్రామమైన చర్ల మండలంలోని గాంధీనగరం నకు వచ్చి మూడు రోజులపాటు అక్కడ వారి ఇంట్లో నివాసం ఉండి చుట్టుప్రక్కల తాళాలు వేసి ఉన్న ఇండ్లను గమనించడం జరిగింది.

అదే గ్రామానికి చెందిన కోడిరెక్కల భాస్కరరావు ఇంటిని గమనించి తేదీ 09.10.2025న అర్ధరాత్రి సమయంలో వారి



ఇంటికి తాళం వేసి ఉండడాన్ని గమనించి ఆ తాళాలు పగులగొట్టి ఇంట్లోకి వెళ్లి 66.414 గ్రాముల బంగారు నగలను 80 వేల రూపాయల నగదును దొంగలించడం జరిగింది.భాధితుడి ఫిర్యాదు మేరకు చర్ల పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగింది. ఇంటర్మీడియట్ చర్ల నందు పూర్తి చేసి డిగ్రీ చదువుకోవడం కోసం భద్రాచలం మదర్ థెరిసా కాలేజీ నందు చేరడం జరిగింది.నిందితుడు మద్యం మరియు ఇతర చెడు అలవాట్లకు అలవాటు పడి నేరాలు చేయడం ద్వారా డబ్బులను త్వరగా సంపాదించవచ్చని భావించి అందుకు దొంగతనాలు చేయాలని నిర్ణయించుకున్నాడు. అనంతరం అతనిని ప్రశ్నించగా పొంతన లేని సమాధానాలు చెబుతుండడంతో గట్టిగా విచారించగా గత వారం చర్ల మండలంలోని గాంధీ నగరంలో గల ఇంట్లో తాను దొంగతనం చేశానని ఆ దొంగతనానికి సంబంధించి బంగారు నగలను తన వద్ద ఉంచుకొని నగదు 80000 తన యొక్క అవసరాల నిమిత్తం ఖర్చు చేసుకున్నానని అంగీకరించాడు.ఈ రోజు చర్ల మండలం కొయ్యూరు నందు తన స్నేహితుడిని కలవడానికి వస్తుండగా అతడిని అదుపులోకి తీసుకొని అతని వద్ద గల బంగారు వస్తువులను స్వాధీనం చేసుకోవడం జరిగింది.అనతరం రిమండ్ నిమిత్తం కోర్టునకు తరలించడం జరిగినది.దొంగిలించబడిన పూర్తి బంగారు నగలను (66.414 గ్రాములు, విలువ 7,60,000/-) నిందితుని వద్ద నుండి స్వాధీనం చేసుకోవడం జరిగినది. ఈ సమావేశంలో చర్ల సీఐ రాజువర్మ,ఎస్సైలు నర్సిరెడ్డి,కేశవ సిబ్బంది పాల్గొన్నారు.

# యువతకు స్ఫూర్తిదాతగా కమిషనర్ తిప్పరాజు రమేష్

## "మత్తుకు దూరంగా... క్రీడల వైపు ముందడుగు!"

సుల్తానాబాద్, పెద్దపల్లి జిల్లా అక్టోబర్ 15 వాయిస్ టుడే: స్మార్ట్‌ఫోన్‌ల మత్తు, మత్తు పదార్థాల బానిసత్వం ఇవే నేటి యువతను దారి తప్పిస్తున్నాయి. అయితే ఆ మార్గం నుండి వారిని సరికొత్త దిశలో నడిపించే ప్రయత్నం చేశారు సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్. తన మాటల్లో ప్రేరణ, తన సూచనల్లో దారితీసే వెలుగు కనిపించింది.

బుధవారం సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన మేరా యువ భారత్ బ్లాక్ స్థాయి క్రీడా పోటీలు లో ఆయన పాల్గొని విద్యార్థులకు, యువ క్రీడాకారులకు నూతన ఉత్సాహాన్ని నింపారు.

"మత్తు పదార్థాలు కాదు... మన శక్తి క్రీడల్లో ఉంది!"

ప్రారంభోత్సవ సభలో కమిషనర్ రమేష్ మాట్లాడుతూ "యువత మన దేశ భవిష్యత్తు. మత్తు పదార్థాలు, మొబైల్ ఫోన్లకు బానిసలవ్వడం ద్వారా తమ భవిష్యత్తునే నాశనం చేసుకుంటున్నారు. అందుకే ప్రతి యువకుడు ప్రతిరోజూ ఏదో ఒక క్రీడను అలవర్చుకోవాలి. శారీరకంగా బలంగా, మానసికంగా ధృడంగా, సామాజికంగా బాధ్యతాయుతంగా ఎదగాలి, అన్నారు. ఆయన చెప్పిన ప్రతి వాక్యం క్రీడామైదానంలో పాల్గొన్న విద్యార్థులకు కొత్త ఉత్సాహాన్ని నింపింది.



### క్రీడలతో కిలకిలల మైదానం

రెండు రోజుల పాటు జరగనున్న ఈ పోటీల్లో వాలీబాల్, కబడ్డీ, షటిల్ బాడ్మింటన్, చెస్, 400 మీటర్ల రన్నింగ్, షాట్‌పుట్ వంటి పలు విభాగాల్లో విద్యార్థులు తమ ప్రతిభను ఆవిష్కరించారు. చిన్నారుల నుంచి యువతుల వరకు ౧ ప్రతి ఒక్కరి కన్నుల్లో విజయం కోసం మిన్నంటిన ఉత్సాహం కనిపించింది. విజేతలకు బహుమతులు అందజేస్తూ కమిషనర్ రమేష్ మాట్లాడుతూ,.. "గెలవడం కంటే పాల్గొనడం ముఖ్యం. ఓడినా గెలిచినా క్రీడాస్ఫూర్తి మన జీవితాన్ని గెలిపిస్తుంది" అన్నారు.

### సమిష్టిగా క్రీడల ప్రోత్సాహం

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ జి. శ్రీధర్, పెద్దపల్లి జిల్లా వాలీబాల్ అసోసియేషన్ సెక్రటరీ ముత్యాల రవీందర్, స్పోర్ట్స్ క్లబ్ సెక్రటరీ అమీర్ శెట్టి తిరుపతి, గట్టపల్లి హై స్కూల్ పి.డి ప్రణయ్, మై భారత్ పెద్దపల్లి ఇంచార్జి మహేశ్, ఫిజికల్ డైరెక్టర్ వెంకటేష్, సతీష్, అజ్జు సత్యం తదితరులు పాల్గొన్నారు.



# సత్తుపల్లిలో ఉత్పత్తి ఉత్పాదకతపై పాత్రికేయ మిత్రులతో ప్రెస్ మీట్ నిర్వహించిన కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే అక్టోబర్ 15: బుధవారం నాడు కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ జీఎం ఎం. షాలేం రాజు అధ్యక్షతన సత్తుపల్లి అతిధి గృహము నందు సత్తుపల్లిలోని వివిధ పాత్రికేయ మిత్రుల సమక్షంలో ప్రెస్ మీట్ ను ఏర్పాటు చేయడమైనది. ఈ సమావేశంలో జీఎం మాట్లాడుతా సింగరేణి సంస్థ యొక్క ఉత్పత్తి ఉత్పాదకత ను వివరించి అందులో కొత్తగూడెం ఏరియా ప్రధాన పాత్ర పోషిస్తుందని ముఖ్యంగా సత్తుపల్లిలోని జె.వి.ఆర్ ఓసీ, కిష్టారం ఓసీ, జె.వి.ఆర్ సిహెచ్ పి ముఖ్య భూమిక పోషిస్తుందని అన్నారు. బొగ్గు ఉత్పత్తి రవాణా లో 90% సత్తుపల్లి నుంచి వస్తుందని సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం, దిశ నిర్దేశాలతో కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా కేటాయించిన నిధులతో సత్తుపల్లి పరిసర ప్రాంతాల అభివృద్ధికి సింగరేణి సంస్థ ఎంతగానో కృషి చేస్తుందని పేర్కొన్నారు. మీడియా ప్రతినిధులతో సి హెచ్ పి లో డస్ట్ నిర్మూలనా నియంత్రణ కొరకు సింగరేణి సంస్థ తీసుకుంటున్న చర్యలను తెలియజేసినారు. ఈ బొగ్గు ఉత్పత్తి రవాణాలో పాత్రికేయుల పాత్ర కూడా ఎంతగానో ఉందని ఈ సందర్భంగా తెలియజేశారు.

అలాగే కొత్తగూడెం సత్తుపల్లిలో 32.5 మెగా వాట్స్ విద్యుత్ ద్వారా కంపెనీ లో అన్ని ఏరియాలలో సోలార్ విద్యుత్తును ఉత్పత్తి చేసి నెట్ జీరో వైపు సంస్థ అడుగులు వేస్తుందని అన్నారు. సత్తుపల్లిలో బొగ్గు ఉత్పత్తిలో భాగంగా తీస్తున్న ఓబి మట్టిలో కూడా ఇంధన నిధి నిక్షేపాల(క్రిటికల్ మినరల్స్) కొరకు అన్వేషణ చేస్తున్నామని తద్వారా సింగరేణి సంస్థకు పరిసర గ్రామాలకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని ఈ సందర్భంగా జిఎం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిఎంతో పాటు ఎస్ఓటి జిఎం జీవి కోటిరెడ్డి, ఏరియా ఇంజనీర్ కె. సూర్యనారాయణ డిజిఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు, ప్రాజెక్ట్ ఆఫీసర్ కిష్టారం ఓసి యం. వి. నరసింహారావు, ప్రాజెక్ట్ ఆఫీసర్, జేవీర్ ఓసి ఎన్.వి.ఆర్ ప్రహ్లాద్ , ఏజిఎం (సివిల్ ) సిహెచ్ రామకృష్ణ, డిప్యూటీ జనరల్ మేనేజర్( ఈ%డ% ఎం), జేవియర్ సిహెచ్ పి కె సోమశేఖర రావు ఎస్టేట్స్ ఆఫీసర్ తౌర్య కొత్తగూడెం ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్, అవినాష్ సీనియర్ పిఓ కే దేవదాస్ సంక్షేమ అధికారులు కె . శ్రీనివాస్, డి కావ్య వివిధ పాత్రికేయ మిత్రులు పాల్గొన్నారు.



# రైస్ మిల్లు మహిళా కార్మికుల వేతనాల ఒప్పందం అవసరం

### సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు

సుల్తానాబాద్ పెద్దపల్లి జిల్లా అక్టోబర్-15 వాయిస్ టుడే: సుల్తానాబాద్ రైస్ మిల్లు మహిళా కార్మికుల విస్తృత జనరల్ బాడీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు హాజరై, ఈ సందర్భంగా మాట్లాడుతూ రైస్ మిల్లులలో పనిచేస్తున్న బార్థాన్ రిపేరు, సంచులు దులపడం, ఘట్టాలు కట్టడం, మిల్లులను శుభ్రంగా ఉంచడానికి ఉడువడం, తుడువడం తదితర పనులు చేస్తున్న మహిళా కార్మికుల వేతన ఒప్పందం రెండు వేల ఇరవై ఐదు సెప్టెంబర్ తో ముగిసిందని కాలపరిమితి ముగిసినందున మహిళా కార్మికులకు పెరిగిన నిత్యవసర సరుకుల, వస్తువుల ధరలను దృష్టిలో పెట్టుకొని వేతనాలు పెంచడానికి వెంటనే యూనియన్ నాయకత్వంతో చర్చించాలని రైస్ మిల్ ఓనర్స్ అసోసియేషన్ కు విజ్ఞప్తి చేశారు.రైస్ మిల్లులో పనిచేస్తున్న మహిళా కార్మికులు బడుగు, బలహీన వర్గాలకు చెందిన పేద వారిని వీరి సమస్యలకు న్యాయమైన పరిష్కారానికి వేతన ఒప్పందానికి యజమానులు వెంటనే ముందుకు రావాలని లేకుంటే కార్మికులందరికీ సమీకరించి ఆందోళన బాట పట్టవలసి వస్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు సుల్తానాబాద్ మండల కన్వీనర్ తాండ్ర అంజయ్య, మహిళా కార్మికుల యూనియన్ అధ్యక్షురాలు గున్నాల అన్నపూర్ణ, ప్రధానకార్యదర్శి,సలోని, రమ, శోభ పాల్గొన్నారు.

# ద్విచక్రవాహనాల దొంగల ముఠాకు రిమాండ్

భువనగిరి: ఇంటి ముందు నిలిపిన ద్విచక్రవాహనాలు దొంగిలిస్తున్న ముఠా భువనగిరి పట్టణ పోలీసులకు పట్టుబడింది. ముఠాలో ఐదుగురు నిందితులుండగా ముగ్గురిని అరెస్ట్ చేయగా ఇద్దరు పరారీలో ఉన్నారని పట్టుబడిన వారి నుంచి ఐదు ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు భువనగిరి పట్టణ ఇన్‌స్పెక్టర్ రమేష్ తెలిపారు. భువనగిరి పట్టణ పోలీస్ కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశంలో కేసు వివరాలు వెల్లడించారు. కేసులో ప్రధాన నిందితుడు హైదరాబాద్‌లోని యాకత్‌పురాకు చెందిన పాత నేరస్థుడు సయ్యద్ తలేబ్ అలియాస్ సమీర్(23), అల్లూబా ఎ2, రేహన్ ఎ3, ఎండీ సాజిద్ ఎ4తో పాటు వికారాబాద్ జిల్లా పూడూరు మండలం గోమల్‌కు చెందిన మహ్మద్ షోయబ్ అలియాస్ శ్రీనివాస్ ఎ5 ముఠాగా ఏర్పడ్డారు. మత్తుపదార్థాలు, వ్యసనాలకు అలవాటుపడ్డ ప్రధాన నిందితుడు గతంలో హైదరాబాద్‌లోని పలు స్టేషన్లలో చోరీలకు పాల్పడి జైలుకు వెళ్లి బెయిల్‌పై ఆగస్టులో విడుదలయ్యాడు. ద్విచక్రవాహనాల దొంగతనాలు చేయాలని పరిచయం ఉన్న అల్లూబా, రేహన్, సాజిద్‌తో కలిసి ముఠాగా ఏర్పడ్డారు. నలుగురు ఇంటి ముందు నిలిపి ఉన్న వాహనాలను ఎత్తుకెళ్లి షోయబ్‌కు ఇచ్చేవారు. షోయబ్ తనకు తెలిసిన వాళ్లకు విక్రయించేవాడు. వచ్చిన డబ్బును ఐదుగురు సమానంగా తీసుకునేవారు. భువనగిరిలో ఇటీవల జరిగిన ద్విచక్రవాహనం చోరీ కేసును దర్యాప్తు చేపట్టిన క్రమంలో నిందితులను గుర్తించినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు. ప్రధాన నిందితులు తలేబ్, ఎ4 సాజిద్, ఎ5 మహ్మద్ షోయబ్‌ను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపర్చి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. పరారీలో ఉన్న ఇద్దరు నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపినట్లు ఇన్‌స్పెక్టర్ పేర్కొన్నారు. సమావేశంలో ఎస్సై లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.



# గమ్యస్థానానికి చేరేలోపే అనంత లోకాలకు..

## రోడ్డు ప్రమాదంలో తల్లి, ఇద్దరు కుమారులు, ఆమె తండ్రి దుర్మరణం



కామారెడ్డి, బోనకల్లు: కామారెడ్డి జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు దుర్మరణం చెందటంతో బోనకల్లు మండలం ముష్టికుంట్లలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ ఘటనలో ముష్టికుంట్లకు చెందిన జాస్లీన్, ఆమె కుమారులు జోయల్, జడ్సన్‌తో పాటు జాస్లీన్ తండ్రి మెరుగు కిషన్ మృతిచెందారు. వివరాల్లోకి వెళ్తే.. వృద్ధులైన తల్లిదండ్రులతో గడపాలని ఆదిలాబాద్ జిల్లాకేంద్రానికి చెందిన మెరుగు కిషన్ అలియాస్ స్టీఫెన్.. కామారెడ్డి జిల్లా శాబ్దిపూర్ తండాకు చేరుకున్నారు. తండ్రి స్టీఫెన్ వద్దకు కూతురు జాస్లీన్ తన కుమారులు(జోయల్ ప్రకాశ్, జడ్సన్ ప్రకాశ్)తో వచ్చారు. రెండ్రోజుల పాటు కుటుంబ సభ్యులంతా ఆనందంగా గడిపారు. మూడు నెలలున్న జడ్సన్ ప్రకాశ్‌కు టీకా వేయించాలని వారందరూ ద్విచక్రవాహనంపై వెళ్లటం.. మరికొద్దిసేపట్లో గమ్యస్థానం చేరుకుంటారనుకునేలోపే భిక్కనూరు మండలంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు చనిపోయారు. చిన్నారి జడ్సన్ ప్రకాశ్‌ను బతికించేందుకు కామారెడ్డి జనరల్ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు ఎంత ప్రయత్నించినా ఫలితం లేకుండా పోయింది.

### కొన్నిరోజుల క్రితం అక్కడికి..

తాడ్వాయి మండలం కరడ్‌పల్లికి చెందిన మెరుగు కిషన్ అలియాస్ స్టీఫెన్ వృత్తిరీత్యా ఆదిలాబాద్‌లో స్థిరపడ్డారు. తల్లిదండ్రులు వృద్ధులు కావటంతో ఒకనెల కిషన్, మరోనెల ఆయన సోదరుడు వారిని పోషిస్తున్నారు. తల్లిదండ్రులు ఆదిలాబాద్‌లోని వాతావరణంలో ఇమడలేరని శాబ్దిపూర్‌తండాలో ఇంటిని కిరాయికి తీసుకొని ఉంటున్నారు. ఈ సమయంలో స్టీఫెన్ కుమార్తె కూడా కొన్నిరోజుల క్రితం ఇక్కడికి వచ్చారు. ఇంతలోనే రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. జాస్లీన్ భర్త గద్దల ఆగమన్ ప్రకాశ్ చింతకాని మండలం చిన్నమండవ చర్చి పాస్టర్‌గా పనిచేస్తున్నారు.

### కన్నీరుమున్నీరుగా విలపించిన బంధువులు

ఆదిలాబాద్‌లో ఉండే స్టీఫెన్ కొన్నేళ్ల క్రితం తన భార్యను తీసుకొని ద్విచక్రవాహనంపై వెళ్తుండగా రోడ్డుకు అడ్డంగా పందులు వచ్చాయి. భయంతో అతడి భార్య వాహనం పైనుంచి జారి కిందపడ్డారు. హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ మృతిచెందారు. తాజాగా బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో స్టీఫెన్‌తో పాటు పెద్దకుమార్తె మృతి చెందటంతో బంధువులంతా కన్నీటిపర్యంతమయ్యారు. రోడ్డు ప్రమాదాలు వారి కుటుంబంలో చీకట్లు నింపాయని కన్నీటిపర్యంతమవుతున్నారు. స్టీఫెన్ చిన్నకుమార్తె దిల్లీలో ఉద్యోగం చేస్తున్నారు.



# నేడే పీయూ 4వ స్నాతకోత్సవం

### హాజరవుతున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

### 12 మందికి పట్టాలు.. 83 మందికి పతకాలు

మహబూబ్‌నగర్: పాలమూరు విశ్వవిద్యాలయం(పీయూ)లో గురువారం నాలుగో స్నాతకోత్సవం నిర్వహించనున్నారు. పీయూ ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొంది. వేడుకలకు కులపతి హోదాలో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ హాజరుకానున్నారు. ముఖ్యఅతిథిగా ప్రముఖ పారిశ్రామికవేత్త మన్నె సత్యనారాయణ రెడ్డి(ఎంఎస్ఎన్) పాల్గొననున్నారు. ఆయనకు తొలి గౌరవ డాక్టరేట్‌ను గవర్నర్ చేతుల మీదుగా ప్రదానం చేయనున్నారు. 12 మంది స్కాలర్లకు పీహెచ్‌డీ పట్టాలు, 83 మందికి బంగారు పతకాలు అందజేయనున్నారు.

వేడుకలకు సర్వం సిద్ధం: ఆడిటోరియంలో 260 సీట్ల సామర్థ్యం ఉంది. అతిథితులు, పీహెచ్‌డీ స్కాలర్లు, వారి తల్లిదండ్రులు, బంగారు పతకాలు స్వీరించే విద్యార్థులకు ప్రత్యేక సీట్లు కేటాయించారు. బంగారు పతాకాలు స్వీకరించే విద్యార్థుల తల్లిదండ్రులు వీక్షించేందుకు ఫార్మసీ ఆడిటోరియంలో ఎల్‌ఈడీ తెరలు ఏర్పాటు చేశారు. ఇక్కడ దాదాపు 100 మంది కూర్చోవచ్చు. పీయూకి అనుబంధంగా ఉన్న కళాశాలల సహ, సహాయ ఆచార్యులకు అకడమిక్ భవనం ఆడిటోరియంలో 180 మందికి సీట్లు కేటాయించారు. పీయూ విద్యార్థులకు క్రీడాభవనంలో వసతి కల్పించి.. ప్రత్యక్ష ప్రసారం వీక్షించేందుకు మూడు ఎల్‌ఈడీ తెరలు బిగించారు. బుధవారం సాయంత్రం పోలీసులు రిహార్సల్స్ నిర్వహించారు.

భద్రతా ఏర్పాట్లు పరిశీలించిన ఎస్పీ జానకి: రాష్ట్ర గవర్నర్ పర్యటన నేపథ్యంలో ఎస్పీ జానకి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. అధికారులు, సిబ్బంది నిబద్ధతతో విధులు నిర్వహించాలని సూచించారు. గ్రంథాలయం, ఉపకులపతి అతిథి భవనాన్ని సందర్శించారు. అనుమానాస్పద కదలికలు, ఇతర ఏ సమస్య ఉన్నా అధికారుల దృష్టికి తేవాలన్నారు.

# బహుముఖ విస్తరణతోనే సింగరేణికి మరో వందేళ్ల భవిష్యత్

**100 మిలియన్ టన్నుల ఉత్పత్తి లక్ష్యాలు సాధనపై మేథోమథనం**

**సింగరేణి సుస్థిర భవిష్యత్‌కు విలువైన సూచనలు చేసిన విశ్రాంత ఉన్నతాధికారులు**

**హాజరైన సంస్థ సీఎండీ, డైరెక్టర్లు**

**సంస్థ చరిత్రలో తొలిసారిగా విన్నూత్న కార్యక్రమం**



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే అక్టోబర్,15: సింగరేణి ఉజ్వల భవిష్యత్, రానున్న రోజుల్లో సంస్థ ఉన్నతికి తీసుకోవాల్సిన వ్యూహాత్మక కార్యక్రమాలపై ఇప్పటి వరకు యూనియన్లు, ఉద్యోగులు, అధికారుల నుంచి విలువైన సూచనలు స్వీకరించిన యాజమాన్యం ఇప్పుడు విశ్రాంత ఉన్నతాధికారులను కూడా ఇందులో భాగస్వాములను చేస్తూ మేథోమథన కార్యక్రమాన్ని నిర్వహించింది. సింగరేణి భవిష్యత్ ప్రణాళికల్లో అనుభవజ్ఞులైన విశ్రాంత ఉన్నతాధికారుల సూచనలను స్వీకరిస్తూ మేథోమథన కార్యక్రమాన్ని నిర్వహించడం ఇదే తొలిసారి.

సింగరేణి సంస్థ భవిష్యత్తులో వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 100 మిలియన్ టన్నుల దిశగా పయనించటానికి భవిష్యత్ ప్రణాళికపై చర్యలను తీసుకోవటానికి సంస్థ సి%డ%ఎండి ఎన్.బలరామ్ ఆదేశాల ప్రకారం సిపిపి హెచ్ఆర్‌డి డిపార్ట్మెంట్ల ఆధ్వర్యం లో కార్పొరేట్ పరిధిలోని జనరల్ మేనేజర్ల తో సింగరేణి సంస్థ డైరక్టర్లు పదవీవిరమణ పొందిన డైరక్టర్ల చే కొత్తగూడెం ఇల్లందు క్లబ్ నందు బుధవారం న జిఎం ( సిపిపి) ఏ.మనోహర్ అధ్యక్షతన ఒక్క రోజు మేథోమథన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమం లో సంస్థ ఛైర్మన్ %డ% మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొని సింగరేణి సంస్థ ప్రస్తుతం బొగ్గు రంగం లో ఉన్న పోటీ ని తట్టుకుని భవిష్యత్తులో 100 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించడానికి బొగ్గు ఉత్పత్తి మాత్రమే కాకుండా సింగరేణి సంస్థ ని ఇతర రంగాలలోకి విస్తరించటానికి పదవీ విరమణ పొందిన డైరెక్టర్ల జనరల్ మేనేజర్ల అనుభవాలు సలహాలు ఎంతో ముఖ్యం అని కావున కంపనీ అభివృద్ధికి తమ అమూల్యమైన సలహాలను అందించాలని కోరారు.

ఈ కార్యక్రమములో సింగరేణి డైరక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ సింగరేణి సంస్థలో గల భూగర్భ, ఉపరితల గనులలో బొగ్గు ఉత్పత్తి గురించి, థర్మల్ సౌర విధ్యుత్ ఉత్పత్తి సింగరేణి భవిష్యత్ ప్రణాళికల గురించి వివరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

అనంతరం సింగరేణి సంస్థలో డైరక్టర్ జనరల్ మేనేజర్ల స్థాయిలో పని చేసి పదవీవిరమణ పొందిన మాజీ డైరక్టర్లు సింగరేణి సంస్థ భవిష్యత్తులో 100 మిలియన్ టన్నుల స్థిరమైనలక్ష్య సాధన కొరకు, బొగ్గు ఉత్పత్తి వ్యయం తగ్గించటానికి తీసుకొనవలసిన చర్యల గురించి సంస్థ మనుగడకు బొగ్గు ఉత్పత్తి మాత్రమే కాకుండా ఇతర రంగాలలో కూడా అడుగుపెట్టవలసిన ఆవశ్యకత గురించి డైరక్టర్లకు, అధికారులకు వివరించారు.

ఈ కార్యక్రమానికి సంస్థ డైరక్టర్(ఆపరేషన్స్) ఎల్.వి. సూర్యనారాయణ, డైరక్టర్(పి%డ%పి) కే.వెంకటేశ్వర్లు, డైరక్టర్(పా) గౌతమ్ పోట్రు, డైరక్టర్(ఈ%డ%ఎం) ఎం.తిరుమల రావు, అడ్వైసర్ మినిస్ట్రీ ఆఫ్ కోల్ బి.వీరా రెడ్డి, రిటైర్డ్ డైరక్టర్లు డి.ఎల్.ఆర్.ప్రసాద్, బి.రమేష్ కుమార్, ఏ.మనోహర్ రావు, ఏ.భాస్కర్ రావు, వి.బాల కోటి రెడ్డి, రిటైర్డ్ జనరల్ మేనేజర్లు బి.సికే రెడ్డి, కే.గురవయ్య, కే.వి.సీతారామ రావు, జిఎం(సిపిపి) ఏ.మనోహర్, కార్పొరేట్ పరిధిలోని అన్ని శాఖల జనరల్ మేనేజర్లు, సిపిపి హెచ్ఆర్‌డి డిపార్ట్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.